ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -50 పేజీలు - 08 వెల - 06/-
ఆదివారం 1 జూన్ 2025



## పేదల సంక్షేమమే
# కూటమి లక్ష్యం

- సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపిలోనే పెన్షన్లు
- జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు
- గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు
- కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు

కోనసీమ,**మే31( రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. మిగతాది 2లో...

# ప్రపంచ సుందరి

## థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత



- మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత
- ఓపల్ సుచాతకు కిరీటాన్ని అలంకరించిన మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా
- ఇది 72వ ప్రపంచ సుందరి పోటీ
- ఫస్ట్ రన్నరప్‌గా మిస్ పోలెండ్, సెకండ్ రన్నరప్‌గా మిస్ పోలాండ్
- మూడో రన్నరప్‌గా నిలిచిన మిస్ మార్టినిక్

హైదరాబాద్**మే31( రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే మిస్ వరల్డ్ అందాల పోటీల్లో ఈ ఏడాది థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత చువాంగ్ విజేతగా నిలిచారు. తన పేరును ప్రకటించగానే ఓపల్ సుచాత భావోద్వేగానికి లోనయ్యారు. 2025 సంవత్సరానికి గాను ప్రపంచ సుందరి కిరీటాన్ని ఆమె కైవసం చేసుకున్నారు. మిస్ వరల్డ్ పోటీల్లో 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు పాల్గొన్నారు.గత సంవత్సరం (2024) మిస్ వరల్డ్‌గా నిలిచిన క్రిస్టినా పిజ్కోవా, 72వ ప్రపంచ సుందరి ఓపల్ సుచాత చువాంగ్‌కు సంప్రదాయబద్ధంగా కిరీటాన్ని అలంకరించి, శుభాకాంక్షలు తెలిపారు. మిగతా 2లో...





## తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం.

- ప్లెక్సీల్లో ప్రొఫెసర్ జయశంకర్, కేసీఆర్,ఫొటోలు
- భర్తతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన కవిత
- అంబేద్కర్, పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలు



హైదరాబాద్**మే31( రిపబ్లిక్ న్యూస్)**
హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి సంస్థ నూతన కార్యాలయాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె తన భర్తతో కలిసి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అయితే, ఈ కార్యక్రమం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.మిగతాది 2లో...

## 15 రోజుల పాటురెండు పూటలా రేషన్ పంపిణీ

- పకడ్బందీగా రేషన్ దుకాణాల నిర్వహణ
- డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



అమరావతి,**మే31( రిపబ్లిక్ న్యూస్)**
చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ- సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. మిగతాది 2లో...

## గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

- : ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం
- అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం
- రంగారెడ్డి జిల్లా ఎంకేపల్లి డిజైన్లకు త్వరలో ఆమోదం
- గోశాలల ఏర్పాటుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- తొలి విడతలో వర్సిటీలు, ఆలయ భూముల్లో నిర్మాణాలు
- కనీసం 50 ఎకరాల్లో స్వేచ్ఛగా తిరిగేలా వసతులు
- నిర్వహణలో ధార్మిక సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన



హైదరాబాద్**మే31( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పాటు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధమిగతాది 2లో...

## రాయలసీమ హక్కులకై సంగమేశ్వరంలో జరిగిన
# ప్రజాబహిరంగ సభ విజయవంతం

**స్వచ్ఛందంగా తరలి వచ్చిన వేలాదిమంది రైతులు**
**రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ వైఖరిపై మండిపాటు.**


2లో

## నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం

- పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ది చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ
- రాణి అహల్యాబాయి 300వ జయంతి వేడుకల్లో ప్రధాని


2లో

## విద్యాశాఖలో
# ప్రక్షాళన



- : లోకేశ్ కీలక ప్రకటనలు, సంస్కరణల వెల్లడి
- విద్యావ్యవస్థపై జగన్ తీరును తప్పుబట్టిన మంత్రి లోకేశ్
- గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటుకు మారినట్లు వెల్లడి
- టీచర్ల బదిలీల్లోఅవినీతికి పాల్పడ్డారని ఆరోపణ
- సీబీఎస్ఈ, ఐబీ, టోఫెల్ అమలుపై జగన్‌వి అసత్య ప్రచారాలు అని మండిపాటు

అమరావతి,**మే31( రిపబ్లిక్ న్యూస్)**
గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రజా జీవితంలోనూ, వ్యక్తిగత జీవితంలోనూ విఫలమయ్యారని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జగన్ రెడ్డి ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. చిన్నప్పుడే పదో తరగతి పరీక్షా పత్రాలు ఎత్తుకెళ్లిన వ్యక్తి నుంచి మిగతాది 2లో...

# ప్రపంచ సుందరి థాయ్‌లాండ్ యువతి ఓపల్ సుచాత

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రతిష్టాత్మక పోటీలో పోలెండ్ దేశానికి చెందిన యువతులు రెండు ప్రధాన స్థానాల్లో నిలవడం గమనార్హం. ఫస్ట్ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్ నిలవగా, సెకండ్ రన్నర్ అప్‌గా మిస్ పోలాండ్ నిలిచారు. మూడో రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు.మిస్ వరల్డ్‌గా ఎంపికైన ఓపల్ సుచాతకు రూ. 8.5 కోట్ల ప్రైజ్ మనీని అందించనున్నారు. సుచాత థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించారు.

మే7వ తేదీన ప్రారంభమైన ఈ సందడి నివారణ (మే31న) తుది పోటీలతో ముగిసింది. "బ్యూటీ విత్ ఏ పర్పజ్" నినాదంతో "మిస్ వరల్డ్" పోటీలను 1951లో "ది మిస్ వరల్డ్ అర్గనైజేషన్" మొదలుపెట్టింది. హైదరాబాద్లోని హైటెక్స్ ఈ గ్రాండ్ ఫినాలేకు వేదికైంది. కాగా, భారత్కు చెందిన నందిని గుప్తా బాప్ 20 వరకు వచ్చారు కానీ విజేతగా కాలేకపోయారు. ఫైనల్ రౌండ్లు చేరిన నలుగురు కంటెస్టెంట్లలో మిస్ థాయిలాండ్, మిస్ ఇదియోపియా, మిస్ మార్టినికి, మిస్ హోలెండ్ నిలిచారు. మిస్ థాయ్ లాండ్ ఒవల్ సురాత మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని దక్కించుకున్నారు. "మిస్ వరల్డ్-3035" మొదటి రన్నరప్ గా మిస్ ఐడియోపియా హిస్సెట్ రిజ్ ఆడమాను నిలిచారు. రెండో రన్నరప్ గా మిస్ పోలెండ్ మాజీ క్షాణా. మూడో రన్నరప్ గా మిస్ మార్టినిక్ ఓపీలియా జోచెమ్ నిలిచారు.

**క్యాన్సర్ను జయించి..**

16 ఏళ్లకే క్యాన్సర్ బారిన పడిన సుజాతా దువాంగ్ శ్రీ ముప్పు నుంచి వైద్యంగా బయటపడ్డారు. అప్పటి నుంచి థాయ్లాండ్లో దొమ్ము క్యాన్సపై అవగాహన కల్పిస్తున్నారు. క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఇందుకోసం నిధులు సేకరించడంతోపాటు, కొన్ని సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. ప్రభావితం చూపి లక్ష్యంతో యువత ముందడుగు వేయాలని ఆమె పిలుపునిస్తున్నారు

**మోడల్ నుంచి మిస్ వరల్డ్ దాకా..**

21 ఏళ్ల థాయిలాండ్ సుందరి సురాత చువాంగ్ మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని సొంతం చేసుకుంది. ఈ పురస్కారం పొందిన తొలి థాయ్ యువతిగా రికార్డుకెక్కింది. జననం: 2001 సెప్టెంబర్ 20న సాధారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన సురాత కిరీ మోడల్ గా ప్రారంభమైంది. అక్కడ నుంచి అంది అందాల పోటీలవైపు దృష్టిసారించింది. తొలిసారి 2021లో అందాల పోటీల్లో పాల్గొంది. తల్లిదండ్రులు చిన్న వ్యాపారం నిర్వహిస్తుండేవారు. సుజాత ప్రాధ మిక, సెకండరీ విద్యను కజోన్కిట్సుస్కా స్కూల్లో పూర్తిచేసింది. ప్రస్తుతం పొలిటికల్ సైన్స్లో బ్యాచిలర్ డిగ్రీ చదువుతోంది. 2001లో మొదటిసారి అందాల పోటీలకు సిద్ధమైంది. అయితే ఆ పోటీలలో అమెకు చోటుదక్కలేదు. దీంతో నిరాశ చెందకుండా, మరుసటి ఏడాది. (2022) స్వదేశంలో జరిగిన మిస్ యూనివర్స్ పోటీలలో పాల్గొంది. 18 ఏళ్ల వయసులో మూడవ రన్నరప్ గా నిలిచింది. అయితే మొదటి రన్నరప్ నికోల్నీ రాజీనామాతో ఈమె రెండవ రన్నరప్ గుర్తింపు పొందింది. ఇక గతేడాది బ్యాంకాక్లో జరిగిన మిస్ యూనివర్స్ పోటీ లలో థాయ్లాండు ప్రాతినిధ్యం వహించింది. అనేక ప్రత్యేక అవార్డులు గెలుచుకుంది. మిస్ చార్మింగ్లెంట్ మిస్ బ్యూటీ అండ్ కానివంటి పురస్కారాలు నెగ్గింది చివరగా మిస్ యూనివర్స్ కిరీటాన్ని తలపై బలంకరించుకుంది. ఆ తర్వాత 17 నవంబర్ 2024లో మెక్సికో సిటీ వేదికగా జరిగిన మిస్ యూనివర్స్లో భర్ రన్నరప్ గా నిలిచింది. 125 దేశాల నుంచి అందాల భామలు ఈ పోటీలో పాల్గొన్నారు. తాజాగా హైదరాబాద్ వేదికగా జరిగిన మీస్ వరల్డ్ పోటీల్లోనూ తన అందచందాలకు తోడు, సమయస్ఫూర్తి సేవాదృక్పథాన్ని చాటుతూ కిరీటం సొంతం చేసుకుంది.

# రాయలసీమ హక్కులకై సంగమేశ్వరంలో జరిగిన ప్రజాబహిరంగ సభ విజయవంతం

**- స్వచ్ఛందంగా తరలి వచ్చిన వేలాదిమంది రైతులు -రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ వైఖరిపై మండిపాటు.**

**నంద్యాల మే 31( రిపబ్లిక్ న్యూస్) :**

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు విరుద్ధంగా రాచరిక వ్యవస్థలో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజాస్వామ్య విరుద్ధంగా ఏలిన ప్రభుత్వాలు ఏమయ్యాయో గుర్తెరగాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి తీవ్రంగా విమర్శించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంఖుస్థాపన 9 వ వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో ప్రజా బహిరంగసభ శనివారం సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి అధ్యక్షతన జరిగింది.రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపు మేరకురాయలసీమ ఎనిమిది జిల్లాల నుంచి ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, న్యాయ, వర్తక వాణిజ్య, విద్యార్థి, రైతు సంఘాలతో పాటు వేలాదిమంది ప్రజలు తమ వాహనాలు, ఆహారం తీసుకుని స్వచ్ఛందంగా సంగమేశ్వరానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర విభజన తరువాత హైదరాబాద్ కేంద్రంగా పరిపాలన చేయకుండా అమరావతి కేంద్రంగా నిధులన్నీ అక్కడే ఖర్చుపెట్టడంతో రాష్ట్రం దివాలా తీసుకొచ్చే పరిస్థితులను సృష్టించారని ఆయన ఆరోపించారు. %ూ్రా% అంటే అమరావతి పోలవరం అని ఒకరు...మూడు రాజధానులని ఒకరు తమ స్వార్థ, రాజకీయ, ఆర్థిక సామ్రాజ్యాలను నిర్మించుకోవడానికే ప్రయత్నించారే తప్ప వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఏమాత్రం చిత్తశుద్ధి చూపలేదని దుయ్యబట్టారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీరు ఇస్తామని, అందుకు తగ్గట్లుగా బ్లూ ప్రింట్ తయారుచేసామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తమ దగ్గర వున్న ఆ బ్లూ ప్రింట్ ద్వారా ఏ విధంగా నీళ్ళు ఇస్తారో రాయలసీమ సమాజానికి చూపాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు కోసం వేలాది భూములను త్యాగం చేసిన నిర్వాసితుల ప్రతి ఇంటికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ



ఇచ్చి నాలుగు దశాబ్దాలైనా నేటికీ ఉద్యోగాలు ఇవ్వలేదని దీనికి పాలకులు సిగ్గుపడాలని అన్నారు. పట్టిసీమ పూర్తి చేసి రాయలసీమకు నీళ్ల ఇస్తామని చెప్పిన పాలకులు అది మరచి నేడు గోదావరి బనకచర్ల అంటూ మరో కొత్త నాటకానికి తెరలేపుతూ మరోసారి రాయలసీమ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల మరమ్మత్తులకు నిధులు లేవంటున్న పాలకులు అమరావతి ప్రాంతంలో ఐకానిక్ టవర్ల కోసం వేలాదికోట్లు ఖర్చుపెడుతున్నారని ఇది రాయలసీమ ప్రాంతం పట్ల పాలకుల వివక్షతకు నిదర్శనం కాదా అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

1500 కోట్లు ఖర్చు పెడితే పదిలక్షల ఎకారాలకు నీరందించవచ్చని తద్వారా పదివేల కోట్ల వ్యవసాయ ఉత్పాదన జరగుతుందని ప్రభుత్వానికి తెలిపినా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని విమర్శించారు. పాలకులు అధికార మత్తులో వుంటున్నారనీ..రాయలసీమ పట్ల నిరంకుశ వైఖరి ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో ప్రతి పల్లె..ప్రతి గడప తిరిగి ప్రభుత్వ తీరును ప్రజలకు తెలుపుతామన్నారు. సభ ప్రారంభానికి ముందుగా బాలవుశేని మరియు అనంతపురం రామాంజనేయుల నేతృత్వంలో కళాకారుల బృందం ఆలపించిన గేయాలు సభికులను ఎంతో ఉత్సాహ పరిచాయి.

ఈ బహిరంగసభకు హిందూపురం చైతన్య సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి, సామాజిక రాయలసీమ వేదిక కన్వీనర్ డాక్టర్ నాగన్న, విరసం నాయకులు వరలక్ష్మి, పినాకపాణి, అనంతపురం ఓపిడిఆర్ రామ్ కుమార్, భారతీయ కిసాన్ సంఘ్ కడప జిల్లా నాయకులు వెల్లాల సహదేవరెడ్డి, సిపిఎం రాజశేఖర్ మహిళా హక్కుల వేదిక నాయకులు మణెమ్మ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు రామకృష్ణారెడ్డి, జానోజాగో నాయకులు మహబూబ్ భాష, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు.కొండారెడ్డి, కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి, బాలీశ్వరరెడ్డి, డిటియఫ్ నాయకులు రత్నం ఏసేపు, నంద్యాల రైతు సంఘం నాయకులు యూనస్, నాగకుమార్, ఆదోని అభివృద్ధి వేదిక కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, పందికోన రిజర్వాయర్ సాధన సమితి నాయకులు శేషాద్రి రెడ్డి, ఆర్ ఎస్ ఎఫ్ నాయకులు జగదీష్, న్యాయవాదలు శంకరయ్య, అసదుల్లా, రైతు హక్కు వేదిక కడప జిల్లా నాయకులు రమణ, అనేక ప్రజాసంఘాలు మహిళలతో పాటు వేలాదిమంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమజిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండంలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు- తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం



లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అధిక పెన్షన్ ఇచ్చే ఏ-కై-క రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీ-న్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు- పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు.

నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు- చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు- తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు- చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టు-కునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు. కోనసీమలో 1996 తుఫాన్ బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సీఎం.. నాడు తాను స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు. అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని.. భవిష్యత్తులో జిల్లాల స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని... ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటు-న్నారని మండిపడ్డారు. టీ-టీ-డీలో అరాచకాలు చేస్తూ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పాలని చూశారని.. -టె-క్నాలజీ వాడి తప్పులు బయటకు తీస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారని.. ఇప్పుడు ముఠాలు లేవన్నారు. కోనసీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ.. విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోనసీమ అనంతపురం కంటే వెనుకబడిపోయిందని అన్నారు.

# విద్యాశాఖలో ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

హుందాతనం ఆశించడం తమ తప్పేనని ఎద్దేవా చేశారు. యూనిఫాం నుంచి చిక్కీల వరకు అన్నింటికీ పార్టీ రంగులు, ఆయన పేరు తగిలించుకుని ఇప్పుడు విలువల గురించి మాట్లాడటం జగన్‌కే చెల్లిందని లోకేశ్ దుయ్యబట్టారు.గత ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాల వల్ల విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని లోకేశ్ ఆరోపించారు. "ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీని రద్దు చేసిన మీరు విద్యావ్యవస్థ గురించి మాట్లాడటమా? అధికారంలో ఉన్నప్పుడు ఉపాధ్యాయులను మద్యం దుకాణాల ముందు కాపలా పెట్టి, ఇప్పటికీ వారి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు" అని లోకేశ్ ఆరోపించారు.జీవో 117 వంటి నిర్ణయాల వల్ల ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ పాఠశాలల నుంచి 12 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు తరలిపోయారని తెలిపారు. ఉపాధ్యాయులను, విద్యార్థులను సన్నద్ధం చేయకుండానే వెయ్యి పాఠశాలల్లో సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టారని, తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టాక నిర్వహించిన పరీక్షలో 90 శాతం మంది విద్యార్థులు విఫలమయ్యారని గుర్తుచేశారు. పదో తరగతి ఫెయిల్ అయితే, ముఖ్యంగా ఆడపిల్లల చదువు ఆగిపోయి, వివాహాలు చేసే ప్రమాదం ఉందని, అందుకే సీబీఎస్ఈ విధానాన్ని ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని వాయిదా వేశామని వివరించారు.జగన్ రెడ్డి ఐబీ విధానం తెచ్చానని కలలు కంటున్నారని, దాని అమలు నివేదిక కోసం రూ.5 కోట్లు ఖర్చు చేశారే తప్ప అమలు చేయలేదని లోకేశ్ విమర్శించారు. టోఫెల్ చెప్పే ఉపాధ్యాయులు లేకుండానే అమలు చేశానని గొప్పలు చెప్పుకోవడం ఆయనకే చెల్లిందన్నారు. రూ.4500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, గుడ్ల నుంచి చిక్కీల వరకు రూ.1000 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వంపై మోపి వెళ్లారని ఆరోపించారు. జగన్ హయాంలో ఉపాధ్యాయుల బదిలీల కోసం నాటి మంత్రి డబ్బులు వసూలు చేయడం బహిరంగ రహస్యమని, ఉన్నత విశ్వవిద్యాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చి వికృత క్రీడ ఆడారని దుయ్యబట్టారు. గ్రూప్-1 వంటి కీలకమైన ప్రశ్నపత్రాలను హైలాండ్ లాంటి ప్రైవేటు రిసార్టులో వాచ్‌మెన్లతో దిద్దించింది జగన్ కాదా? అని ప్రశ్నించారు.ప్రస్తుత ప్రభుత్వం విద్యారంగ ప్రక్షాళనకు కట్టుబడి ఉందని లోకేశ్ స్పష్టం చేశారు. "మీరు భ్రష్టు పట్టించిన వ్యవస్థను గాడిన పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నాను. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ ద్వారా రాజకీయాలకు అతీతంగా ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ చేపడుతున్నాం. కేజీ నుంచి పీజీ వరకు పాఠ్య ప్రణాళిక మారుస్తున్నాం. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు లక్ష్యంగా పని చేస్తున్నాం. పుస్తకాల బరువు తగ్గించాం, విలువలతో కూడిన విద్య అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం" అని తెలిపారు.విద్యార్థులకు అందించే కిట్ల నుంచి అనేక పథకాలకు మహనీయుల పేర్లు పెట్టామని, ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించామని చెప్పారు. విశ్వవిద్యాలయాల పనితీరు మెరుగుపరిచేందుకు ఉత్తమ వ్యక్తులను వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తున్నామని వివరించారు.పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంపై వస్తున్న ఆరోపణలను లోకేశ్ ఖండించారు. ఈ ఏడాది 45,96,527 జవాబు పత్రాలను మూల్యాంకనం చేయగా, రీ-కౌంటింగ్/రీ-వెరిఫికేషన్ తర్వాత 11,175 జవాబు పత్రాల్లో మాత్రమే మార్కుల్లో వ్యత్యాసం వచ్చిందని, ఇది కేవలం 0.25 శాతం మానవ తప్పిదమని, 99.75 శాతం కచ్చితత్వంతో మూల్యాంకనం జరిగిందని వివరించారు. ఈ ఏడాది 34,709 మంది విద్యార్థులు 66,363 స్క్రిప్టుల రీ-కౌంటింగ్/రీ-వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకోగా, 10,159 మంది విద్యార్థులకు చెందిన 11,175 స్క్రిప్టులలో (16.8 శాతం) వ్యత్యాసాలు గుర్తించి సరిచేశామని, బాధ్యులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు.జగన్ హయాంలో 2022లో 20 శాతం, 2023లో 18 శాతం, 2024లో 17 శాతం స్క్రిప్టులలో వ్యత్యాసాలు వచ్చాయని, ఆ వివరాలు బయటపెట్టే ధైర్యం కూడా చేయలేదని విమర్శించారు. ఈ వాస్తవాలను మరుగునపెట్టి తమపై బురద చల్లడం సిగ్గుచేటన్నారు. రీ-వెరిఫికేషన్‌లో తేడాలు గుర్తించిన విద్యార్థులకు ఆర్జేయూకేటీలలో అడ్మిషన్లకు జూన్ 10 వరకు అవకాశం కల్పించామని, ఇతర అడ్మిషన్ల విషయంలోనూ సమయం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

## 15 రోజుల పాటురెండు పూటలా రేషన్ పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు.

ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్. రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటు-ంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

## గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, ఈ గోశాలల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధార్మిక సంస్థలు, సేవా సంఘాలను భాగస్వాములను చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం.

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పలువురి దృష్టిని ఆకర్షించాయి. ఈ ఫ్లెక్సీలపై తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మరియు ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలు మాత్రమే కనిపించాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇతర ముఖ్య నేతల ఫొటోలు ఎక్కడా లేకపోవడం గమనార్హం.గత కొంతకాలంగా ఎమ్మెల్సీ కవిత త్వరలో సొంతంగా ఒక రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నారని, ఆ పార్టీ జెండా పాలపిట్ట రంగులో ఉండనుందనే ప్రచారం తెలంగాణ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ ప్రచారానికి బలం చేకూర్చే విధంగా, నేటి తెలంగాణ జాగృతి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కవిత పాలపిట్ట రంగు చీర ధరించి హాజరుకావడం గమనార్హం. అయితే కొత్త పార్టీ ప్రచారాన్ని కవిత ఇదివరకే ఖండించారు.తెలంగాణ జాగృతి బ్యానర్‌లో ఆచార్య జయశంకర్, కేసీఆర్, కవిత ఫొటోలను పెట్టారు. కొత్త కార్యాలయంలో బి.ఆర్. అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలతో పాటు అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేశారు.

## నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం

'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రవాదులే కాకుండా, వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ ప్రపంచానికి స్పష్టం చేసిందని ప్రధాని పేర్కొన్నారు. ఆ సమయంలో భారతీయ మహిళల శక్తిసామర్థ్యాలను ప్రపంచమంతా చూసిందని ఆయన గుర్తుచేశారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం, భారత సరిహద్దు రాష్ట్రాలపై పాకిస్థాన్ దాడులు జరిపినప్పుడు, అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని బీఎస్ఎఫ్ మహిళా బృందం అఖ్నూర్‌లోని ఫార్వర్డ్ పోస్టుల వద్ద మూడు రోజుల పాటు వీరోచితంగా పోరాడిందని ప్రధాని కొనియాడారు."మన సంప్రదాయంలో 'సిందూర్' 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గామ్‌లో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే చూడలేదు, మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయం" అని వ్యాఖ్యానించారు.

# దేశంలోకల్లా పింఛన్లు రాష్ట్రంలోనే అధికం

**- పింఛన్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్ - ఇబ్బందులు అధిగమించి మాట ప్రకారం పింఛన్లు**





**కర్నూలు ప్రతినిధి మే31( రిపబ్లిక్ న్యూస్)**

దేశంలోకెల్లా అధిక మొత్తంలో సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శనివారం 48వ వార్డు అమీర్ హైదర్ నగర్‌లో మంత్రి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి పలువురు లబ్దిదారులకు పింఛన్ల పంపిణీ చేశారు. పింఛన్ల నగదు సక్రమంగా జరుగుతుందా? లేదా? అని లబ్దిదారులను ఆరా తీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీనిచ్చారు. బి.నాగమ్మక, సందేపోగు సుకుమార్, వడ్డే లక్ష్మీదేవి, యూ.లక్ష్మన్నలకు వృద్ధాప్య, కే.ద్యాని, వి.రామకృష్ణలకు దివ్యాంగుల పించన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆదాయం సమకూర్చుకోలేని వివిధ వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వారికి క్రమం తప్పకుండా ప్రతి నెలా 1వ తేదీ, ఆరోజు సెలవు రోజు ఉంటే ఒకరోజు ముందే పింఛన్ల నగదు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 11 నెలలుగా ఎలాంటి ఆటంకం లేకుండా పక్కా ప్రణాళిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. దేశంలో పింఛన్ల కోసం వేల కోట్లు కేటాయిస్తున్నది ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని, పేదల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. పేదలకు రోజువారీ ఖర్చులకు పింఛన్ల నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అమీర్ హైదర్ నగర్ నందు మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తొలి దశలో రూ.1.54 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇవ్వడం జరిగిందని, ఒక్కొక్కటిగా తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదాయం పెంచి ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేర్చుస్తారని పేర్కొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సామాజిక పింఛన్ల పంపిణీ ఒక్క రాష్ట్రంలోనే పకడ్బందీగా జరుగుతుందని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్ల నగదు అందిస్తోందన్నారు. నగరంలో ప్రతి నెలా సుమారు 36 వేల మందికి రూ.16 కోట్ల రూపాయలు పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. అమీర్ హైదర్ కాలనీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, రూ.40 లక్షలతో డబ్లూబియం రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ టెండర్ దశలో ఉందని, రూ.1.16 కోట్ల సిసి రహదారి నిర్మాణానికి సైతం చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

# జూన్ 4న వెన్నుపోటు దినోత్సవం

## -వైయస్సార్‌సిపి పిలుపు



**ఆలూరు : ప్రతినిధి మే 31 రిపాబ్లిక్ న్యూస్**

అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేదీ వెన్నుపోటు దినోత్సవంగ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిందికావున నియోజకవర్గం ఎమ్మెల్యే వీరుపాక్షి ఆదేశాల మేరకు వారి సోదరుడు బూసినె వెంకటేష్ ఆధ్వర్యంలోఆదివారం ఉదయం ఆలూరు పట్టణం నందు ఆదోని రోడ్డు లో ఉండు పార్టీ కార్యాలయం నందు వెన్నుపోటు దినం పోస్టర్లు నియోజకవర్గ స్థాయి లో ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. కావున నియోజకవర్గంలో ఆరు మండలాల కన్వీనర్లు జడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు ఎంపీటీసీలు ప్రతి ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ రాష్ట్ర అనుబంధ కమిటీ మెంబర్లు జిల్లా అనుబంధ కమిటీ మెంబర్లు తాలూకా అనుబంధ కమిటీ మెంబర్లు మండలం అనుబంధ కమిటీ మెంబర్లు గ్రామ అనుబంధ కమిటీ మెంబర్లు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది . మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు అందరు రావాల్సిందిగా మనవిముఖ్య గమనిక ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం వద్దకు రావాలని కోరారు

# 02 న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టంకార్యక్రమం.

## జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా.




**కర్నూలు ప్రతినిధి మే..31 (రిపబ్లిక్ న్యూస్)**

జూన్ 02 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు..జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# రిటైర్మెంట్ జీవితం ఆనందంగా గడపాలి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు ప్రతినిధి మే 31(రిపబ్లిక్ న్యూస్)**

పదవి విరమణ పొందిన ఉద్యోగులు తమ జీవితాన్ని ఆనందంగా గడపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం నగరపాలక కార్యాలయంలో పదవి విరమణ పొందిన జూనియర్ అసిస్టెంట్ యస్.శేషాద్రిని సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, సుబ్బన్న, స్వర్ణలత, మంజూర్ బాష, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు నూతన భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన



**పత్తికొండ, ::ప్రతినిధి మే 31 రిపబ్లిక్ న్యూస్**

పత్తికొండ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు నూతన భవన నిర్మాణం కోసం స్థలాన్ని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి పరిశీలించారు. శనివారం స్థానిక మన్రో బావి సమీపంలో ఉన్న స్థలాన్ని పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జోత్స్న దేవితో కలిసి జిల్లా సేవాధికారి సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి పరిశీలించి మాట్లాడారు. జిల్లా జడ్జి కబార్ది ఆదేశాల మేరకు పత్తికొండ జూనియర్ సివిల్ కోర్టు నూతన భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించి నివేదికలను జిల్లా జడ్జికి అందజేస్తామని వివరించారు. ఈయన వెంట పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, న్యాయవాది దామోదరాచారి ఉన్నారు.

# కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలి..

**స్వయం సహాయక సంఘాలు బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి.. - జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...**



**కర్నూలు ప్రతినిధి మే 31:(రిపబ్లిక్ న్యూస్)**

కౌలు రైతులకు సులభంగా రుణాలు మంజూరు చేయాలని , స్వయం సహాయక సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య పేర్కొన్నారు.
శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో 6వ జిల్లా కోపరేటివ్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలోని 43 ప్రాథమిక సహకార సంఘాలు (ప్రాథమిక అగ్రికల్చర్ క్రెడిట్ కమిటీలు) కంప్యూటర్జేషన్ చేయడం జరిగిందని , డిస్టిక్ కోపరేటివ్ బ్యాంక్ లు కూడా ఇతర జాతీయ కమర్షియల్ బ్యాంకుల లాగా లావాదేవీలు , నియమాలు పాటిస్తూ ఆన్ లైన్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నందువలన కొన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ను డిస్ట్రిక్ట్ కోపరేటివ్ బ్యాంకుల కు ట్రాన్స్ఫర్ చేసే చర్యలు మరియు క్రొత్తగా ఖాతాలు తెరిచే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.
జిల్లాలోని సిసిఆర్ కార్డ్స్ కలిగిన కౌలు రైతులకు సహకార బ్యాంకులు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. పొలం యజమాని పంట రుణాలు తీసుకుని ఉన్నట్లయితే అతని అకౌంట్ ను హొల్డ్ లో పెట్టి అతనికి మళ్లీ పంట రుణం ఇవ్వకుండా చూడాలని, సీసీఆర్ కార్డు కలిగిన కౌలు రైతుకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు.నిర్ణీత సమయం తర్వాత కౌలు రైతు సిసిఆర్ కార్డు ను రెన్యువల్ కూడా చేయవలసిందిగా ఆదేశించారు
ప్రపంచంలో అత్యధిక ధాన్యపు నిలువలు చేయ తలపెట్టిన ప్రణాళికలో భాగంగా జిల్లా లో 10 మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ (ఎం పీ ఎఫ్ సి) గోడౌన్ ల నిర్మాణాల నిమిత్తం ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ గొడౌన్ ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ద్వారా రుణాలు (4 శాతం వడ్డీ తో) మంజూరు చేస్తుందని ఆ రుణాల కు 33 శాతం సబ్సిడీ కూడా ఉంటుందని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలలోని స్వయం సహాయక బృందాలకు సహకార సంఘ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు లక్షల రూపాయలు రుణానికి 7 శాతం వడ్డీ 5 లక్షలకు 8 శాతం వడ్డీ అంతకంటే ఎక్కువ మొత్తానికి 9 శాతం వడ్డీ ఉంటుందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కమిటీలోకి పిడి డ్వామా మరియు పిడి మెప్మా లను డిసి డిసి లోకి సభ్యులుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. వీరి సభ్యులకు కోపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు.
కోపరేటివ్ సొసైటీ ల నిర్మాణానికి రెవెన్యూ శాఖ స్థలం కేటాయించినప్పుడు జిల్లా పరిషత్ సీఈవో మరియు పిడి డ్వామా ల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.
ఇందులో భాగంగా మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ల కు అప్రోచ్ రోడ్లను ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ ద్వారా డ్వామా విభాగం ఏర్పాటు చేసే కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.
ఈ సమావేశానికి డి సి ఓ రామాంజనేయులు , డ్వామా పిడి వెంకటరమణయ్య , జిల్లా కోపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ మరియు సీఈవో రామాంజనేయులు, అగ్రికల్చర్ జెడి వరలక్ష్మి , పిడి మెప్మా నాగ శివలీల, డిఎం సివిల్ సప్లై నాగ సుధా , మత్స్యశాఖ , మార్కెటింగ్, ఉద్యాన శాఖ , జిల్లా పరిషత్ ఏవో అధికారులు మరియు మొదలగు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కింద 50 మందికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు

**నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**









**కర్నూలు, ప్రతినిధి మే 31 (రిపబ్లిక్ న్యూస్)**

కారుణ్య నియామకాల కింద 50 మందికి జూనియర్ అసిస్టెంట్ లుగా ఉద్యోగాలు ఇస్తూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు అందచేశారు..
శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు కలెక్టర్ నియామక ఉత్తర్వులను అందచేశారు..గ్రామ, వార్డు సచివాలయాల్లో వెల్ఫేర్%c% ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లుగా 05 మందికి, పంచాయతీ సెక్రెటరీ %Gr VI% లుగా 04 (నలుగురికి), వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ లు గా 09 మందికి, మహిళా పోలీస్ గా 01(ఒక్కరికి), రెవెన్యూ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ లుగా 05 మందికి, వివిధ డిపార్ట్మెంట్లలో జూనియర్ అసిస్టెంట్లు గా 26 మందికి మొత్తం 50 మందికి జిల్లా కలెక్టర్ ఉద్యోగ నియామక పత్రాలను అందించారు..ఈ సందర్భంగా కలెక్టర్ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు..ఇది మంచి అవకాశం అని, ఉద్యోగాలు పొందిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఉద్యోగాలు పొందిన వారంతా మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులుగా ఎదిగే అవకాశం ఉందని, ఇప్పటినుంచే అన్ని అంశాలను నేర్చుకుని, కెరీర్ ను డెవలప్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు..

### డిఆర్ఓ, ఏఓలను అభినందించిన కలెక్టర్

50 మందికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగ నియామక పత్రాలు అందచేసినందుకు కలెక్టర్ డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, ఏఓ విజయశ్రీ లను అభినందించారు.. ఇంతమందికి ఉద్యోగాలు ఇవ్వడం చిన్న విషయం కాదని, ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించినందుకు కలెక్టర్ వారికి అభినందనలు తెలియచేశారు.. సమావేశం లో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, డిఆర్ఓ సి వెంకట నారాయణమ్మ, కలెక్టరేట్ ఏవో విజయశ్రీ, సంబంధిత సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు..

# కూతురు మతం విషయంలో తల్లిదండ్రుల మధ్య గోడవ



**కర్నూల్ ప్రతినిధి మే31 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు కు చెందిన డాక్టర్. శ్రీకాంత్ ప్రేమ వివాహం చేసుకున్నారు. శ్రీకాంత్ వాల్మీకి హిందూ వ్యక్తి కాగా... శ్రీకాంత్ భార్య ముస్లిం మతానికి చెందినది. ప్రేమ వివాహానికి ముందు ఇరువర్గాల పెద్దలు, తల్లిదండ్రులు శ్రీకాంత్ మతం ప్రకారం హిందూ సంప్రదాయంలో పెళ్లి చేశారు. పెళ్లి అనంతరం శ్రీకాంత్ ముస్లిం మతం స్వీకరించినట్లు తప్పుడు పత్రాలు సృష్టించారని బోయ సేవా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలోవాల్మీకి సంఘల నాయకులు తెలిపారు. శ్రీకాంత్ దంపతులకు ఓ అమ్మాయి పుట్టింది. అమ్మాయి ని ముస్లిం మత పద్ధతిలో పెంచాలని భార్య తరుపు బంధువులు పట్టుపట్టారని వారు తెలిపారు. తండ్రి హిందూమతం లో ఉండగా కూతురు ను ముస్లిం మతంలో ఎలా పెంచుతారని వారు ప్రశ్నించారు. మతం విషయంలో ఒత్తిడికి గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారన్నారు. శ్రీకాంత్ కు వాల్మీకి సంఘల ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమం లో డాక్టర్. శ్రీకాంత్, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ మురళీ నాయుడు, ఉల్చాల లక్ష్మణ్ నాయుడు, కుబేర స్వామి, బేతం కృష్ణుడు, తలారి కృష్ణ, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు విలువలతో కూడిన విద్య నేర్పండి

## మానసిక ఉల్లాసానికి క్రీడల ముఖ్యం విద్యార్థుల ప్రతిభకు ప్రశంసా పత్రాలు అందజేత

## జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్









**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం అర్బన్ మే 31 :** పిల్లలకు విలువలతో కూడిన విద్య చాలా ముఖ్యమని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేర్పించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ అన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా పిల్లల భవిష్యత్తుకు ఉపయోగపడే ఇతర రంగాలలో రాణించే విధంగా నేర్పించాలన్నారు వేసవి సెలవుల్లో పిల్లలు ఫోన్లు, టి.వి లు, ల్యాప్ టాప్ లతో సమయం వృథా చేయకుండా వారిలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ప్రతీ ఏటా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ పిల్లల సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తు న్నామన్నారు. ఇక్కడ నేర్చుకున్నవి మరింత మెరుగు పడటానికి వారంలో కనీసం రెండు మూడు గంటలైనా సాధన చేయించాలని తల్లిదండ్రులను కోరారు. పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా పిల్లలకు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను శనివారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ పిల్లల సమ్మర్ క్యాంపు 2025 ముగింపు కార్యక్రమం నిర్వహించారు.అనంతర సమ్మర్ కోచింగ్ క్యాంపులో వివిధ పోటీలలో రాణించిన విద్యార్థులను అభినందిస్తూ మై భారత్ విభాగం వారి సహకారంతో మెడల్, మెమొంటో, ప్రశంసా పత్రాలను ఎస్పీ చేతుల మీదుగా అందజేశారన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ భరత్ కుమార్, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, బాబు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్ బాషా, బాబ్జాన్ , రమేష్ నాయక్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, సూర్యకుమార్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, పోలీస్ రక్షక్ ప్రీప్రైమరీ స్కూల్ పిల్లలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# రోగాలను తట్టుకునేందుకు యోగాసనం అవసరం

## సెంట్రల్ యూనివర్సిటీలో యోగాంధ్ర నిర్వహణ -డియంహెచ్ఓ డా.ఈబి.దేవి.



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం వైద్యం మే 31 :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొనిసెంట్రల్ యూనివర్సిటీ ప్రాంగణంలో శనివారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ యూనివర్సిటీ ఉద్యోగులు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం లాంటివి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు అందరూ యోగ వైపు మరలేల చూడాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి యూనివర్సిటీలో కారక్రమం నిర్వహించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, యోగా గురువులు కృష్ణవేణి, గురురాజా, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అనిల్ కుమార్, యూనివర్సిటీ అధికారులు, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ హనుమాన్ కేనడి, డా కేశవరెడ్డి, డా.సపాన్ సిందే తదితరులు. పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి పొగ పెడుతోంది

## కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా.ఎస్. మాణిక్య రావు






**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం వైద్యం మే 31** నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రపంచ పొగాకు నివారణ దినం సందర్భంగా మెడికల్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ రెస్పిరేటరీ మెడిసిన్, డిపార్ట్మెంట్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డా.ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకాలు మన జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయని, పొగాకు క్యాన్సర్ కు కారకమని, వైద్య విద్యార్థులు ఎవ్వరు పొగాకు ఉత్పత్తుల జోలికి వెళ్లవద్దని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డా.కె.ఎస్.ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవితంలో పొగాకు వాడకానికి వ్యతిరేకంగా ఉంటామని ప్రమాణం చేసుకుని మంచి ఆరోగ్యంతో జీవించి కుటుంబానికి రక్షణగా నిలవాలన్నారు. అనంతరం ఊపిరితిత్తుల క్యాన్సర్ కు పొగాకు దారితీస్తుందని తెలిపారు. అనంతరం రెస్పిరేటరీ మెడిసిన్ సహాయ ఆచార్యులు డా. శ్రీధర్ పొగాకు ఉత్పత్తుల దూరంగా ఉంటామని అందరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో శ్వాసకోసుల వ్యాధి విభాగం ప్రధాన విభాగాధిపతి ఆచార్య డా.రామస్వామి, డా.అశోక్ కుమార్, డా.కావేటి సతీష్ కుమార్, డా.సౌజన్య లక్ష్మి,, సురేష్, ఆదినటేష్, సుమన గోపీచంద్, మనోరంజన్ రెడ్డి, అనిల్ కుమార్, వరదరాజులు, నీరజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఆదిరెడ్డి పరదేశి నాయుడు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగం వరం లాంటిది

## -ప్రజలకు సేవ చేయడానికి మంచి అవకాశం

## -జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్



**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం మే31 :** స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పదవీ విరమణ చేసిన ఇద్దరు ఎస్సైలతో కలిపి ఏడుగురు పోలీసు అధికారులకు శనివారం జిల్లా ఎస్పీ సన్మానం చేశారు పదవీ విరమణ చేసిన పోలీసుల సేవలను ఎస్పీ గుర్తు చేశారు. సుమారు మూడు నుండీ నాలుగు దశాబ్దాలకు పైగా పని చేయడం ప్రశంసనీయమన్నారు.అనంతరం పోలీసుశాఖలో ఎలాంటి పనిష్మెంట్లు లేకుండా పని చేయడం గొప్ప విషయమని. ఇన్నాళ్లు ప్రజలు, పిల్లల కోసం పని చేశారని ఇక నుండీ మీకోసం జీవించాలని ఆరోగ్యం కాపాడుకుంటూ సంతోషంగా గడపాలన్నారు. అనంతరం పిల్లలు కూడా ప్రేమ, బాధ్యతలతో తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి. పదవీ విరమణ పొందాక వచ్చే పెన్సన్, తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

### పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు,సిబ్బంది వివరాలిలా...

వివిధ శాఖల నుండి రామాంజినేయులు, ఎస్సై, జిల్లా స్పెషల్ బ్రాంచి,చంద్రశేఖర్, ఎస్సై, ట్రాఫిక్ పోలీసు స్టేషన్, అనంతపురం,శ్రీధర్ బాబు, ఏఎస్సై, యాడికి పోలీసు స్టేషన్,శివశంకర్ , ఏఎస్సై, అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్ ఈశ్వర్, ఏఎస్సై, కనేకల్లు పోలీసు స్టేషన్ ,అయూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్, ఒన్ టౌన్, అనంతపురం వెంకటేశులు, కానిస్టేబుల్, ఒన్ టౌన్ పోలీసు స్టేషన్, అనంతపురం. పోలీసు అధికారులు,సిబ్బంది పదవీ విరమణ పొందారు.



### జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం

పదవీ విరమణ పొందుతున్న పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐ పి ఎస్ ఘనంగా సన్మానించారు. పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు. 7మందికి ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి రవిరాంనాయక్, సి.ఐ లు వెంకటేష్ నాయక్ , విజయభాస్కర్ గౌడ్, హరినాథ్, ఆర్ ఐ లు పవన్ కుమార్, మధు, బాబు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్ బాషా, బాబ్జాన్ , రమేష్ నాయక్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, సూర్యకుమార్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే పించన్ ల పంపిణీతో లబ్ధిదారుల ఆనందం

## ● కూటమి ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేస్తోంది ● అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం

## ● రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ●జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్







**రిపబ్లిక్ న్యూస్,అనంతపురం ఉరవకొండ మే 31 :** కూడేరు మండలం గోట్కూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకు రాష్ట్ర ఆర్థిక,ప్రణాళిక,వాణిజ్య పన్నుల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఇంటి వద్దకే పింఛన్ ల పంపిణీతో లబ్ధిదారుల ఆనందం వ్యక్త పరిచారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తారీకుగానీ, అది ఆదివారం అయితే అంతకు ముందు రోజు పేదల సేవలో పేరుతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా ప్రతి నిరుపేద పెన్షన్ దారుడికి కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పాలుపంచుకుంటూ సమాజంలో ఉన్న ప్రజానీకంతో మమేకమవుతూ ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పేదల సేవలో ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం ప్రభుత్వం మీ వెంట ఉంది అనే నమ్మకాన్ని కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు ఇదొక అవకాశంగా భావిస్తున్నామన్నారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అతి పెద్దఎత్తున పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన మొత్తంకన్నా కూడా విభజించినటువంటి రాష్ట్రంలో ఇవాళ ఖర్చు పెడుతున్నటువంటిది చాలా ఎక్కువ మొత్తమని, 4 వేల నుంచి 15 వేల రూపాయలు వరకు దాదాపు 60 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇవ్వలేదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఒకవైపు ప్రభుత్వాన్ని నడపడమే కష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ఏ రోజుకారోజు సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నా కూడా మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవాళ ప్రతి ఒక్క హామీని అమలు చేసే ప్రక్రియలో ముందుకు సాగుతోందన్నారు. వచ్చే రోజుల్లో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెట్టే లోపలే రైతులకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ, ఈ సీజన్ స్కూల్ ఓపెన్ అయ్యి చదువుతున్నటువంటి పిల్లలకి ఇవ్వాల్సిన తల్లికి వందనం పథకం డబ్బు కూడా వెంటనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎంత భారమైన కూడా ఒకవైపు సంక్షేమ పథకాలు నడుపుతున్నామన్నారు. ఐదేళ్లపాటు గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలు 10 లక్షల కోట్లకు దాటినా బకాయిలు, వెంటనే ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ 1 లక్ష 14 వేల కోట్లు పైచిలుకు ఉన్నాయన్నారు. తీవ్రమైనటువంటి ఒత్తిడిలో ఉన్నామని, ఒక వైపు ప్రభుత్వ ఆదాయం బొటాబొటిగా సరిపోతున్న పరిస్థితుల్లో వచ్చే ఆదాయం జీతాలు ఇవ్వడానికి, వడ్డీలు కట్టడానికి సరిపోతాఉంటే ప్రతిరోజు కూడా రేపు ఎలా గడపాలనే ఆలోచనతో ఉన్నామని, సంపద సృష్టి అనేటువంటిది గత ప్రభుత్వం చేయడం మూలానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా పెట్టుబడులు తెస్తోందని, పరిశ్రమలు వస్తే ఒకవైపు రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది, రెండవ వైపు యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇవాళ ఆర్సెలర్ మిట్టల్ అనే సంస్థ రెండు లక్షల కోట్లు పెట్టుబడి పెడుతున్నారంటే 4 ఏళ్లలో దాదాపు అందులో 10 శాతం 20 వేల కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జీఎస్టీ పన్నుల రూపంలో వస్తుందని, ఇలా పెట్టుబడులు వస్తే పన్నులు వస్తాయి, ఆ పన్నులతో పేదలను కాపాడుకునేటువంటి పనులు చేయొచ్చు, పేదలకు పథకాలు ఇవ్వచ్చని, మరోవైపు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చన్నారు. ఇవేవీ లేకుండా ఐదేళ్లలో పరిశ్రమలను పారద్రోలి పెట్టుబడులు లేకుండా చేసి ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చినటువంటిది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, మళ్లీ గాడిన పెట్టేటువంటి ప్రయత్నం చేస్తున్నామన్నారు. చాలా కష్టతరమైన పరిస్థితని, అయినా చంద్రబాబు నాయుడు సుదీర్ఘ పాలనా అనుభవం కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రభుత్వాన్ని ఇవాళ ముందుకు నడిపించగలుగుతున్నామన్నారు. ఏది ఏమైనా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లాలో 2,77,834 మంది పింఛన్ దారులకు 124 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు రోజు అయినందున ఒకరోజు ముందుగానే పింఛన్ లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సజావుగా పింఛన్ల పంపిణీ చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ కుల్లాయిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు

## బాబు మోసాలను ఎండగడతాం

## జూన్ 4న 'వెన్నుపోటు దినం' నిరసన

## నిరసన ర్యాలీను విజయవంతం చేయాలి

## వెన్నుపోటు దినం పోస్టర్ ల ఆవిష్కరణ

## జిల్లా అధ్యక్షులు అనంత,సమన్వయకర్త శైలజనాథ్



**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం, శింగనమల మే 31:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏడాది కాలంలో ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని అనంత వెంకటరామిరెడ్డి, డాక్టర్.సాకే శైలజనాథ్ లు అన్నారు.కూటమి ప్రజలకు చేసిన మోసాలను ఎండగడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 4న నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీను

పురస్కరించుకొని బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి గ్రామంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ,నియోజకవర్గ ముఖ్య నాయకులతో నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ సమావేశం నిర్వహించారు. అనంతరం 'వెన్నుపోటు దినం ' కు సంబంధించిన పోస్టర్ లను వారు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ వాగ్దానాలు ప్రజలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వాగ్దానాలు అమలు పరచడమే కాకుండా రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. వైయస్సార్సీపీ కార్యకర్తల పైన నాయకుల పైన దాడులు,కేసులు హత్యలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలను పీడిస్తున్నారన్నారు. అధికారంలోకి రావడానికి ఇచ్చిన మోసపూరిత హామీలను వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపరచాలని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకురావడానికి వెన్నుపోటు దినంగా జూన్ 4వ తేదీన వైఎస్ఆర్సిపి పిలుపునిచ్చిందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమన్వయకర్త డా.సాకే శైలజనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వెన్నుపోటు రాజకీయాలకు ఆధ్యుడు మాస్టర్ డిగ్రీ ఉన్నవారు చంద్రబాబు నాయుడు అని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా తిరుపతిలో మరోసారి ప్రజలను మోసం చేయడానికి శాసనాల పేరుతో వాగ్దానాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలోను,రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందన్నారు. నార్పల మండలం లో జూన్ 4 వ తేదీ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల పక్షాన సాగిస్తున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ఆరు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వ్యాపారులు మరియు రైతులతో కిక్కిరిసిన వారపు సంత- ట్రాఫిక్ అంత రాయం సకాలంలో స్పందించిన పోలీసులు





**బైరెడ్డి పల్లి మండల ప్రతినిధిమే 31, రిపబ్లిక్ న్యూస్:** బైరెడ్డి పల్లి మండల కేంద్రంలో జరుగు వారపు సంత వ్యాపారులు మరియు రైతులతోకిటకిటలాడింది మూడు రాష్ట్రాల కూడలికావడంతో కర్ణాటక, తమిళనాడు చుట్టు పక్కగల జిల్లా రైతులతో వ్యాపారం జోరుగాసాగింది,వచ్చే బక్రీద్ పండుగ దృష్ట్యా ముందస్తుగా వ్యాపారులు గొర్రెలు మరియు మేకలను కొనడానికి ఎగబడ్డారు, సుమారు ఒక గొర్రె పొట్టేలు ధర 40 నుంచి 50 వేల రూపాయల వరకు ధర పలికాయి,రోడ్డు పక్కన కావడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురికావడంతో సకాలంలో స్పందించిన పోలీసులు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు

# ఏపీ వ్యాప్తంగా జోరుగా పెన్షన్ల పంపిణీ

**జూన్ 1న ఆదివారం - ఒకరోజు ముందుగానే పింఛన్లు -కూటమి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు**

**పేదల సేవలో కూటమి ప్రభుత్వం -తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు**

**విజయవాడ రూరల్ (గొల్లపూడి) - 31 మే (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా కొనసాగుతోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. గొల్లపూడి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు కూటమి ప్రభుత్వం అందజేస్తోందన్నారు. మొత్తం 63 లక్షల మందికి పింఛన్ ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం రూ.2,717 కోట్లు విడుదల చేసిందన్నారు. రూ.2 వేలు ఉన్న సామాజిక పెన్షన్ను రూ.3 వేలుకు పెంచడానికి జగన్ రెడ్డికి ఐదేళ్లు పట్టిందని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే రూ.3 వేలు ఉన్న పెన్షన్ను రూ.4 వేలుకు పెంచడంతో పాటు, ఇచ్చిన హామీ మేరకు మొదటి నెలలో రూ.7 వేలును పెన్షనర్లకు అందించి మన చంద్రన్న ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ప్రతీ నెల ఒకటో తారీఖు రాగానే మధ్యాహ్నం నాటికే అవ్వా తాతల కళ్లల్లో అవధులు లేని ఆనందం కనపడుతోందన్నారు.



సామాజిక పెన్షన్ రూ.4 వేలుతో పాటు దివ్యాంగులకు రూ.6 వేలు, దీర్ఘకాలిక కిడ్నీ, తల సేమియా వ్యాధి బాధితులకు రూ.10,000 చొప్పున అందిస్తున్నామన్నారు. 100% వైకల్యం ఉన్నవారికి రూ.15,000 ఇవ్వడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని ఈ సందర్భంగా గుర్తు చేసారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అవ్వా తాతలకు తన చేతుల మీదుగా పెన్షన్ అందించడంతో కూటమి ప్రభుత్వానికి అవ్వా తాతల ఆశీస్సులు లభిస్తున్నాయన్నారు. 2024 నవంబర్ నెల నుంచి ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన పింఛన్ ను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వర్షాలను సైతం లెక్క చేయకుండా ఇంటింటికి వెళ్ళి పింఛన్లు అందజేసిన రోజులు కూడా ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశం దృష్టిని సైతం ఆకర్షిస్తున్నాయన్నారు. స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా 89,788 మందికి కొత్తగా పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించారని, జూన్ 12న వీరికి పెన్షన్లు పంపిణీకి ముహూర్తం ఖరారు చేసారని వివరించారు. గొల్లపూడి నేతాజీ నగర్ కు చెందిన లక్కా వెంకటేశ్వర్లు తాను వెయ్యి రూపాలయ పెన్షన్ నుండి రూ.4వేల పెన్షన్ అందుకుంటున్నట్లు దేవినేని ఉమాకు తెలిపారు. ఇందుకు కారణమైన సీఎం చంద్రబాబు చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం.

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 31 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నందు వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ మండవ కృష్ణకుమారి గారు మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ గారు నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య గారు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర ర్యాలీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 31(రిపబ్లిక్ న్యూస్)**




నందిగామ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర మాసంగా ప్రకటించిన సందర్భంగా నందిగామ పట్టణ ం లో గల కె. వి. ఆర్. కళాశాల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ యోగ సాధకులు స్థానిక సాధారణ ప్రజలతో కలిసి శనివారం ఉదయం ప్రభుత్వ " ఆయుష్ శాఖ " వారి ఆధ్వర్యం లో " యోగాంధ్ర " ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యోగ ఫ్లకార్డులు చేతబూని యోగా చేయండి ఆరోగ్యంగా జీవించండి, ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాల తో గాంధీ సెంటర్ వరకు ర్యాలీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమిషనర్ ఇవి .రమణబాబు, నందిగామ మండలం యోగాంధ్ర కో - ఆర్డినేటర్లు డాక్టర్. కృష్ణమోహన్, డాక్టర్ . కవిత, యోగా గురుజి గాడిపర్తి సీతారాం,కరిముల్ల, వెంకటేశ్వరరావు , వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం శ్రీరామమూర్తి, సచివాలయం ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజలు తదితరులు ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.

## రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

**జూన్ - 1 నుండి రేషన్ దుకాణాలలోనే నిత్యావసరాల సరుకులు పంపిణీ**

**వినియోదారుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలి... తహాశీల్దార్ సురేష్ బాబు**

**ఎన్టీఆర్ జిల్లా మరియు కృష్ణా జిల్లా ప్రతినిధి, మే 31 (రిపబ్లిక్ న్యూస్)**



యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం లో జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ పున:ప్రారంభం అవుతుందని తాహాశీల్దార్ సురేష్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతు జూన్ నెలలో తేది బీ 1 - 06 - 2025 నుండి తేదీ బీ 15 - 06 - 2025 వరకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ పంపిణీ చేయవలసిందిగా ప్రభుత్వం ఆదేశించడమైనదని అన్నారు. కొత్తగా ప్రతి కార్డు దారులకి రేషన్ సరఫరా గురించి సెల్ ఫోన్ కి మెసేజ్ వస్తుందని అన్నారు.దివ్యాంగులు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్ద రేషన్ సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని అన్నారు.రేషన్ పంపిణీ లో డీలర్లు సమయపాలన పాటించాలని, వినియోగదారుల తో గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలని అన్నారు.రేషన్ పంపిణీలో డీలర్లు ఎటువంటి అవకతవకలకు పాల్పడిన ప్రభుత్వ పరంగా తక్షణమే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## జూన్ 4న ట్రాన్స్ జెండర్స్ కు రేషన్ కార్డులు జారి

**మార్పులు చేర్పులపై ప్రత్యేక కేంద్రం**

**జిల్లా పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ పి దాత్రి రెడ్డి**

**ఏలూరు ప్రతినిధి మే 31 (రిపబ్లిక్ న్యూస్)**



ఏలూరు జిల్లాలో ట్రాన్సజెండర్స్ రైస్ కార్డుల జారీకి జూన్, 4వ తేదీన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుచేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి చెప్పారు.ఈ కేంద్రంలో ట్రాన్సజెండర్స్ కు రైస్ కార్డులు, ఆధార్ కార్డులు జారీ,ఆధార్ కార్డులో మార్పులు,రైస్ కార్డులో కుటుంబ సభ్యులు మార్పులు,చేర్పులు,ఆధార్ కార్డులో చిరునామా,తదితర మార్పులు చేస్తారని, ట్రాన్సజెండర్స్ ఈ కేంద్రం ద్వారా అందించే సేవలు వినియోగించుకోవాలని జేసీ ధాత్రిరెడ్డి చెప్పారు.

## మిట్టపల్లి గ్రామంలో రేషన్ దోపిడీ - గ్రామస్తుల పోరాటం

**కుప్పం నియోజకవర్గం మే 31 (రిపబ్లిక్ న్యూస్)**చిత్తూరు జిల్లా రామకుప్పం మండలంలోని మిట్టపల్లి గ్రామంలో రేషన్ సరఫరాలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి చెందిన రేషన్ డీలర్ గత కొన్ని సంవత్సరాలుగా అదే పదవిలో కొనసాగుతూ, తూకాల్లో మోసం చేసి, ప్రజలకు తక్కువ మోతాదులో సరుకులు పంపిణీ చేస్తూ, లక్షల రూపాయలు దోచుకున్నాడని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు.గ్రామ ప్రజలు కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తూ, తక్షణ విచారణ జరిపించి, డీలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. “ఇక మేము మోసపోవడానికి సిద్ధంగా లేము. ఈ వ్యవస్థపై ప్రజల విశ్వాసం నిలుపుకోవాలంటే, వెంటనే చర్యలు అవసరం,” అని వారు స్పష్టం చేశారు.గ్రామస్థులు కలెక్టర్ కార్యాలయంలో అర్జీ సమర్పించగా, రేషన్ వ్యవస్థలో పారదర్శకత కోసం కొత్త డీలర్‌ను నియమించాలని, గతంలో జరిగిన దోపిడీపై దర్యాప్తు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ విషయంపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని గ్రామస్థుల విజ్ఞప్తి.చేస్తున్నారు.

## నూతనంగా నిర్మించబడ్డ గంగమ్మ దేవస్థానం



**కుప్పర్గ (రిపబ్లిక్ న్యూస్ ) మే 31** శాంతిపురం మండలం దండి కుప్పం గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ గంగమ్మ దేవస్థానం నందు ఘనంగా పూజలందుకుంటున్న గంగమ్మ తల్లి పోటెత్తిన జనం పెద్ద సంఖ్యలో గంగమ్మ తల్లికి మంగళారతులతో అభిషేకాలతో మంగళ వాయిద్యాలతో భక్తిశ్రద్ధలతో గంగమ్మ తల్లి నీ పూజించుకుంటున్న భక్తజనం గ్రామంలోని చుట్టుపక్క గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యన ఈ వేడుకకు హాజరయ్యారు

## అక్రమార్కుల సంపాదనగా మారిన జాతీయ ఉపాధి హామీ పథకం

**కుప్పం నియోజకవర్గం,(రిపబ్లిక్ న్యూస్) మే 31**



కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేందుకు ఏర్పాటుచేసిన జాతీయ ఉపాధి హామీ పథకం అక్రమార్కుల సంపాదన కు ఒక వరం లా మారింది. ఉపాధి హామీ పథకం పనులపై అధికారుల పర్యవేక్షణ లోపంతో ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఇష్టం రాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిధులను కొల్లగొడుతున్నారు. శాంతిపురం మండలం చిన్నూరు గ్రామంలో జెసిబి యంత్రాంగం ద్వారా మట్టిని తవ్విస్తూ, ఉపాధి కూలీలు పనులకు రాకపోయినా వారికి హాజరు వేసి కూలీలకు వచ్చిన సొమ్మును ఫీల్డ్ అసిస్టెంట్లు కూలీలు పంచుకోవడం విస్మయం కలిగిస్తుంది. ఎప్పటికైనా ఉపాధి హామీ పథకం పనులపై ఏపీవోలు పర్యవేక్షణ నిర్వహించి పారదర్శకంగా పనులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అక్రమాలపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## తిలక్ ని ఆశీస్సులు అందించిన పీఠాధిపతి

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 31 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామలోని ACP కార్యాలయంలో ACP ABG తిలక్ని ఆశీర్వదించి, ఆశీస్సులందచేసిన అగస్య పీఠాధిపతి శ్రీ సుగుణనంద గాయత్రి స్వామీ వారిని ముందుగా Acp తిలక్ భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికి పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్,పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందు పెన్షన్ హర్షం వ్యక్తం చేస్తున్న పెన్షన్ దారులు...





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 31,(రిపబ్లిక్ న్యూస్):** నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ శ్రీమతి తంగిరాల సౌమ్య గారి పిలుపుమేరకు పెన్షన్ కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు....!ఈరోజు నందిగామ మండలం మండలం కంచల, కొత్త కంచల గ్రామాల్లో జూన్ 1 ఆదివారం కావటం తో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల వారి ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ ఒకరోజు ముందుగా పంచడం, పండగ వాతావరణం కనిపిస్తున్నదని, మరియు వారి కళ్ళల్లో ఆనందం, సంతోషం కనిపిస్తున్న దృశ్యాలు ఎన్నో వున్నాయి అనీ, ఒక్కరోజు ముందు పెన్షన్ పంచడం ఇది ఒక చరిత్రని ఈ సందర్భంగా పెన్షన్ దారులు, వికలాంగులు, వృద్ధులు వితంతువులు గీత కార్మికులు చర్మ కార్మికుల ఆనందాని వెల్లపుచ్చుతున్నారని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి పేర్కొన్నారుఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా, ఆనందంగా ఉందని వీరాస్వామిన్ హర్షం వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమం లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామరెడ్డి శ్రీనివాసరావ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మందడపు వెంకటరావు, దేవస్థానం చైర్మన్ పేర్నా వేణు, జరబన శివరామకృష్ణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు..

## కరాటే సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం

**-ముఖ్యఅతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి**



**బనగానపల్లె మే 31 రిపబ్లిక్ న్యూస్ :**విద్యార్థిని , విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు శారీరక , మానసిక దృఢత్వం లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణంలోని ఇండోర్ స్టేడియం నందు జెన్ స్పోర్ట్స్ - ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శనివారం సాయంత్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కరాటే విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి బిసి రాజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలు క్రీడల్లో చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడల వల్ల పిల్లలు ఒత్తిడిని జయించడంతోపాటు మానసిక ఉల్లాసం , శారీరక దృఢత్వం పెంపొందుతాయన్నారు. పిల్లలపై తల్లిదండ్రుల అభిప్రాయాలను రుద్దకుండా వారి అభిరుచులకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు ప్రస్తుతం చాలామందిలో క్రీడల పట్ల ఆసక్తి సన్నగిల్లుతుండడం విచారకరమన్నారు టెక్నాలజీ పెరిగే కొద్దీ పెద్దలు, పిల్లలు అందరూ సెల్ ఫోన్ లకు అలవాటు పడి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని చెప్పారు. ముఖ్యంగా శారీరక శ్రమ లేకపోవడం వల్ల ఎక్కువమంది రోగాల బారిన పడుతున్నారన్నారు ప్రతిరోజు వ్యాయామం క్రమం తప్పకుండా అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యం పట్ల అందరూ శ్రద్ధ వహించాలన్నారు నెహ్రూ హైస్కూల్ నందు క్రీడలతో పాటు సాహితి సాంస్కృతి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుండటం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు విద్య ఒక్కటే ముఖ్యం కాదని, లోకజ్ఞానం అవసరం అన్నారు. లోకజ్ఞానం లేని విద్య వ్యర్థం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు కోలా ప్రతాప్ నెహ్రూ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డి , ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, కొలిమిగుండ్ల మండల ఇంజనీర్ అన్వర్ హుస్సేన్ , కరాటే కరాటే అసోషియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ , ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ పాల్గొన్నారు

## రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా కాటసాని ఓబుల్ రెడ్డి

**బనగానపల్లె మే 31 రిపబ్లిక్ న్యూస్** వైయస్సార్ పార్టీ కోసం బనగానపల్లి నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని వైయస్సార్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి,మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జంగ మహేందర్ ను
# పరామర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 31 (రిపబ్లిక్ న్యూస్)** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల కాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా ప్రజా రిపబ్లిక్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ జిల్లా ఇంచార్జి ప్రభుత్వ విప్ అత్యంత సన్నిహితుడు జంగ మహేందర్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండల కేంద్రంలోని వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు అనంతరం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లానాయక్ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య కాడే సూర్య నారాయణ మాజీ ఎంపిటీసీ పాలకుర్తి రాజేశం యూత్ అధ్యక్షులు సొగల తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఈదుల శ్రీనివాస్ జనగామ తిరుపతి కాంపెల్లి రాజేశం, మెండే మహేందర్ కంసాని ఎల్లయ్య పుట్ట మహేందర్ తుమ్మల తిరుపతి పాలకుర్తి సాయి వినీత్ ఎండి రఫీ ఎండి అశ్ఫు గొర్రెల కాపరుల సంఘం మండల ఉపాధ్యక్షులు అవుల మహేశ్ యాదవ్ నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఐరిపల్లి శ్రీనివాస్ యాదవ సంఘం మాజీ అధ్యక్షులు తుమ్మల రాజేశం ఆవుల నర్సయ్య రజక సంఘం మండల మాజీ అధ్యక్షులు కాల్వ నర్సింగం నాయి బ్రాహ్మణ సంఘం మండల కార్యదర్శి సోనాయిల గంగయ్య బీసీ సంక్షేమ సంఘం నాయకు లు వివిధ కుల సంఘాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మద్యం సేవించి యువకుడు మృతి

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మే 31 (రిపబ్లిక్ న్యూస్)** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని వర్తమాన్నూర్ గ్రామానికి చెందిన సిడం అర్జున్ (30) అనే యువకుడు మృత్తునికి ఇద్దరు కూతుర్లు వున్నారు గత కొద్దీ రోజులుగా అనారోగ్య నికి గుర్తై ఇంటివద్దనే వున్నాడు మద్యం సేవించి ఎవరు లేని సమయంలో ఉదయం వారి స్వంత చేనులోకి వెళ్లగా కొంత సమయం తరవాత వారి తల్లి చూడగా చేనులో గల వేప చెట్టు కు వేలాడుతూ కనిపించడు. వెంటనే స్థానికులు పోలీసు వారికీ సమాచారాన్ని అందించారు ఏ ఎస్ ఐ లింబాజీ రైటర్ సంపత్ వారి సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.



## పశువుల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు ...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - అక్రమ రవాణా పాల్పడే వారి కఠిన చర్యలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి , ధర్మారం మే 31 (రిపబ్లిక్ న్యూస్)** బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు




జూన్ 7 న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడె దూడలను అక్రమంగా తరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్ట్ లను బసంత్ నగర్ దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహిస్తున్నారని , ఈ చెక్ పోస్టుల 24 గంటల పాటు పనిచేస్తాయని అవసరమైతే మరో చెక్ పోస్ట్ కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పశువుల తరలించే వాహనం వాహన డ్రైవర్ వివరాలు ఉన్న వారి అమ్మిన వారి వివరాలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారని వివరాలను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. మరియు పశువుల మార్కెట్ (సంత)లో కూడా పశువులను కొనడం కానీ అమ్మడం కానీ చేయడం వెంటనే నిలిపివేయాలని, బక్రీద్ పండుగకు అక్రమంగా ఆవులు ఎద్దులు లేక దూడలను రవాణా అడ్డుకోవడం లక్ష్యంగాపనిచేస్తున్నామని ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## పలు బాధిత కుటుంబాలకు పిఎస్ఆర్ పరామర్శ





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 31 ( రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందిన పొనుగోటి శ్రీనివాసరావు( పీఎస్ఆర్) అభిమానుల కుటుంబాలను శనివారం పొనుగోటి శ్రీనివాసరావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జగిత్యాల జిల్లా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ధర్మారం మండలం లోని మల్యాల శంకరయ్య, శ్రీనివాస్ ల తల్లి ఇటీవలే మరణించగా వారి కుటుంబాలను పరామర్శించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రానికి చెందిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్కెనపల్లి సునీల్ గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పెగడపల్లి మండల తాజా మాజీ జెడ్పిటిసి రాజేందర్ రావు తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జైన ఫ్యాక్స్ చైర్మన్ సౌల్ల నరేష్, రావు సుగ్రీవ రావు, జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, చింతకింది అనిల్ తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆర్భాటాలతో విద్యార్థులకు నష్టం

**- ప్రభుత్వ లోపాలను ఉపాధ్యాయులపై నెట్టొద్దు - రివాల్యువేషన్ ఫీజులను తిరిగి విద్యార్థులకు చెల్లించాలి.**

**కర్నూలు ప్రతినిధి మే 31 (రిపబ్లిక్ న్యూస్)** పదవ తరగతి పరీక్షల మూల్యాంకనంలో ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, ఉపాధ్యాయులను భాద్యుల్ని చేయడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని కర్నూలు నగర అధ్యక్ష కార్యదర్శులు అబూబకర్, సాయి ఉదయ్ ఒక ప్రకటనలో తెలిజయజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాసంస్కరణల పేరుతో చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 7రోజుల్లో 10వ తరగతి పరిక్ష ఫలితాలు ఇచ్చారని విద్యా శాఖ మంత్రి ఆర్భాటం చేస్తున్నారన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ఇంత హడావిడిగా ఫలితాలు ఇవ్వాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఇంటర్ తరగతులను హడావిడిగా ప్రారంభించి కార్పోరేట్లకు కొమ్ముకాయడమే కోసమే ఈ చర్యలు తీసుకోవడమని ఎద్దేవా చేసారు. ప్రభుత్వం యొక్క లోపాలను ఉపాధ్యాయుల మీదకు నెట్టివేయడం ఎంతవరకూ సమంజసం అని అన్నారు. 15 రోజులు మూల్యాంకనం చేసి



ఫలితాలు ఇవ్వాల్సింది పోయి హడావిడిగా ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకొచ్చి వారంరోజుల్లోనే పలితాలు ఇవ్వడం గొప్పలకు పోవడం కాదా! భాదిత విద్యార్థులకు ప్రభుత్వం ఏవిధమైన న్యాయం చేస్తుంతో స్పష్టం చేయాలన్నారు. పరీక్షలు రాసిన 6,14,459 మందిలో 1,15,874 మంది ఫైయిల్ అయితే 66,363 రీవాల్యూయేషన్ కి ఆప్లే చేశారన్నారు. సోషల్‌లో మోక్షిత అనే విద్యార్థినికి 21 మార్కులు సోషల్ వేశారు. రివాల్యూయేషన్‌లో 84 వచ్చాయి. బాపట్లలో ఒక విద్యార్థినికి 23 మార్కులు సోషల్‌లో వేశారు. రీవాల్యూయేషన్‌లో 96 మార్కులు వచ్చాయి. ఏలూరులో ఒక విద్యార్థినికి హిందీలో 14పేజీలు ఆన్సర్ రాస్తే 8పేపర్స్ మాత్రమే దిద్దారు. ప్రభుత్వం చేసిన లోపాలతో విద్యార్థులు తీవ్రంగ నష్టపోయారు. దానికి పరిష్కారం అలోచించాల్సిన ప్రభుత్వం ఉపాధ్యాయులను బాధితులను చేసి వారిపై చర్యలు తీసుకోవడం హేయమనచర్య అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ చర్యలు నిలుపదలచేసి బాధిత విద్యార్థులకు న్యాయం చేసే విధంగా అలోచన చేయాలని డిమాండ్ చేసారు. విద్యార్థుల వద్ద నుండి వసూలు చేసిన రివాల్యువేషన్ ఫీజులను వెంటనే విద్యార్థులకు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు.

# జులై మొదటి వారంలో 'స్థానిక" ఎన్నికలు...?

**- పాత రిజర్వేషన్లనే కొనసాగించనున్న ప్రభుత్వం..?**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,మే 31( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గం లేక సుమారుగా రెండు సంవత్సరాలు కావస్తుంది. దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చతికిల పడ్డాయి. గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన కానీ వారి వారి విధి నిర్వహణలో తమ కార్యాలయాల పనులకే పరిమితమై, గ్రామపంచాయతీ ల వైపు కన్నెత్తి కూడా చూడని ప్రత్యేక అధికారులు కూడా ఉన్నారనేది జగమెరిగిన సత్యం. దీంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతూ గ్రామంలోని పారిశుద్ధ్య పనులు, విద్యుత్ దీపాలు, ఇతరత్రా పనులను కొనసాగిస్తూ వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న, స్థానిక ఎన్నికలంటేనే కొరకరాని కొయ్యలా భావిస్తూ, అధికార కాంగ్రెస్ పార్టీ భయాందోళనకు గురవుతుందని ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేశాయి. ఎట్టకేలకు జులై మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొనడంతో జగిత్యాల జిల్లాలో ఆశావహులు గత రెండు రోజులుగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ కొలిక్కి రాకపోవడంతో, ప్రస్తుతం పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తూ స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని కాంగ్రెస్




సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఆనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి ఎదురై, ఎదురీత తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీల్లో కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని సంపూర్తిగా అమలు చేయలేదనే భావన ప్రజల్లో ఉంది. కాగా ఈమధ్య ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ప్రజలను మచ్చిగ చేసుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ భావించిన, ఈ రెండు పథకాల్లో ప్రజల నుండి పెద్దగా స్పందన కనబడట్లేదు. ఈ పథకాల్లో సైతం అధికార పార్టీకి చెందిన పైరవీ కారులదే పై "చేయి ' అన్నట్లుగా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చోటా..మోటి కార్యకర్తలే ప్రజలకు సంకేతాలివ్వడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీలో సామాజిక వర్గాల, కొత్త.. పాత కార్యకర్తలనే తారతమ్యం తో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లనుందని గుసగుసలు వినబడుతున్నాయి.ఇక బిఆర్ఎస్ పార్టీ కుటుంబ కలహాలతో సతమతమవుతుండగా, పార్టీ క్యాడర్ కూడా చెల్లా చెదురయింది. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఏ మేరకు సఫలీకృత మవుతుందో వేచి చూడాల్సిందే. బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి గ్రామాల అభివృద్దే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులన్ని కేంద్రం నిధులతోనే కొనసాగుతున్నాయని, లేదంటే గ్రామాల పరిస్థితి దయనీయంగా ఉండేదని పార్టీ క్యాడర్ విస్తృతంగా ప్రచారం చేస్తూ, స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఏదేమైనా అధికార కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఎదురీత తప్పదు గనుక ఎన్నికలు నిర్వహించే సాహసం చేస్తుందా..? మళ్లీ వాయిదా వేస్తుందా...? వేచి చూడాల్సిందేనని ప్రజలంతా భావిస్తున్నారు.

# ఉద్యోగుల సంక్షేమమే నా ప్రథమ ప్రాధాన్యత

- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి
- ప్రభుత్వంతో సామరస్య పూర్వక సంబంధాలు...- పోరాటబాట వదలను...
-అపరిష్కృత సమస్యలకు త్వరలో పరిష్కారం చూపుతా...
-ఏపీ ఎన్జీఓ సంఘం ప్రతిష్టను పెంచుతా...- ఈ పదవి బరువు కాదు బాధ్యత...
- వైభవంగా జరిగిన ఏపీ ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు ఆలపర్తి విద్యాసాగర్ ఏకగ్రీవ ఎన్నిక
- వైభవంగా పదవీ ప్రమాణ స్వీకారం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, మే 31(రిపబ్లిక్ న్యూస్)** మూడున్నర దశాబ్దాల క్రితం ప్రభుత్వ ఉద్యోగంలోకి ప్రవేశించి, మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే శ్వాసగా వివిధ పదవులు నిర్వహించిన నన్ను సంఘంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ ఎన్జీఓ అధ్యక్షునిగా నన్ను ఏకగ్రీవంగా ఆమోదించిన, ఆదరించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ఉద్యోగ బాధ్యతలలో వారు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యలోనూ వారి వెన్నంటే ఉంటానని ఏపీ ఎన్జీఓ నూతన అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని ఎన్జీఓ హోమ్ లో గురువారం జరిగినరాష్ట్ర కార్యవర్గ సమావేశం విద్యాసాగర్ ను రాష్ట్ర అధ్యక్షులుగా ఆమోదిస్తూ తీర్మానం చేసింది. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు కె. వి. శివారెడ్డి పదవీకాలం పూర్తి కావడంతో నూతన అధ్యక్షుని ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షునిగా ఎన్నికైన అనంతరం 500 ద్విచక్ర వాహనాలు... వందకు పైగా వాహనాలకు భారీ ర్యాలీగా బందరు రోడ్డులోని శేషసాయి కళ్యాణ మండపంలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వేలాదిమంది ఉద్యోగుల జయ జయ ధ్వానాల మధ్య జరిగిన ఈ ప్రదర్శనలో దారి పొడవున ప్రభుత్వ ఉద్యోగుల ఉత్సాహం...కేరింతల మధ్య అందరికీ అభివాదాలు చేస్తూ ప్రమాణ స్వీకార వేదిక చేరుకున్నారు.

వేలాది మంది ఉద్యోగుల జయజయ ధ్వానాల మధ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా ఏపీ ఎన్జీఓ సంఘంలో ఉద్యోగుల ఆదరాభిమానాలతో ఎన్నో పదవులు నిర్వహించానన్నారు. ఇప్పుడు చేపడుతున్న ఈ పదవి రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా తన కార్యాచరణ ఉంటుందన్నారు. తాను ఈ పదవిని బరువుగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ప్రభుత్వంతో సామరస్య పూర్వకంగా చర్చించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో బాధ్యతలను నిర్వర్తిస్తానన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు హక్కుగా రావలసిన అంశాలలో అవసరమైతే ఆందోళన బాట పడతామన్నారు. తనకంటే ముందు ఈ పదవిని నిర్వర్తించిన నాయకుల పనితీరు గుర్తుపెట్టుకుని మరింత బాధ్యతతో ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. దేశంలోని ఉద్యోగ సంఘాలలో ఏపీ ఎన్జీఓ సంఘానికి ఉన్న పేరు ప్రతిష్టలను పెంచుతానన్నారు. ఇప్పటివరకు అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వంతో చర్చించి సానుకూలమైన ఫలితాలను ఉద్యోగులకు అందిస్తానన్నారు.ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్ని జిల్లా కార్యవర్గ సమావేశాలు పెట్టి పది రోజుల ముందే నన్ను ఎన్నుకున్నందుకు అందరికీ నా కృతజ్ఞతలు.నేడు రాష్ట్ర కార్యవర్గంలో ముక్తకంఠంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నా జీవితంలో మరచిపోలేని విషయం.

నాపై ఇంతగా ప్రేమాభిమానులు చూపుతున్న అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నాను.నేడు ముందుకు తీసుకు వెళ్లే బాధ్యతను నాకు అప్పగించినందుకు.. మీ నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటానన్నారు. ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజనాలను




వేరువేరుగా వర్గీకరించి ఆయా అంశాలలో వేగవంతమైన ఫలితాలను పొందేలా తన పనితీరు ఉంటుందన్నారు.

గడచిన ప్రభుత్వంలో ఉద్యోగులు ఎవరూ కూడా స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి లేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఉద్యోగులు గొంతెత్తి తమ హక్కుల కోసం నినదిస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు ఎదుర్కొన్న ఎన్నో ఇబ్బందులను ప్రతి ఉద్యోగి గుర్తు పెట్టుకోవాలన్నారు. ఉద్యోగులకు దక్కాల్సిన ప్రయోజనాల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా పోరాట మార్గాన్ని వదులబోనన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను 6700 కోట్ల వరకు చెల్లించిందన్నారు. కానీ రాష్ట్ర నాయకత్వం ఇంతటితో సంతృప్తి పడే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం ఉద్యోగులకు ప్రతినెల నిర్ణీత సమయంలో జీతాలు వస్తున్నాయన్నది ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ప్రభుత్వం ఏదైనా డిమాండ్ల సాధన మాత్రమే ఉద్యోగ సంఘ నాయకుల లక్ష్యం కావాలన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక, ఆర్థికేతర ప్రయోజన విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రధానంగా పెండింగ్లో ఉన్న మూడు డి ఏ లలో కనీసం ఒకటైనా సరే అతి త్వరలో సాధిస్తామన్నారు. అదే సమయంలో పి ఆర్ సి కమిషన్ నియామకం సత్వరమే ఏర్పాటు చేయాలి అన్నారు. ఇప్పటికే రెండు సంవత్సరాలు వృధాగా పోయాయని గుర్తు చేశారు. ఉద్యోగుల డిమాండ్ల మేరకు ప్రభుత్వం వేగంగా స్పందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిని కలవడం, కలవకపోవడం అన్నది ప్రధానం కాదని సమస్యల పరిష్కారమే ఏపీ ఎన్జీఓ రాష్ట్ర సంఘం లక్ష్యమన్నారు. పూర్వపు అధ్యక్షులు కేవీ శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన ఏపీ ఎన్జీఓ సంఘానికి విద్యాసాగర్ వంటి నాయకుల అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి ఒక్క ప్రయోజనాన్ని ఉద్యోగులకు విద్యాసాగర్ అందించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ప్రభుత్వ విప్, విజయవాడ మధ్య నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ మోహన్ రావు పాల్గొని నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం






ఉద్యోగుల ఆకాంక్షలకనుగుణంగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఏపీ ఎన్జీజీవో పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి అశోక్ బాబు, జి. పూర్ణచంద్రరావు తదితరులతో సహా మాజీ నాయకులు రాధాకృష్ణమూర్తి, పూర్ణచంద్రరావు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్,రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, రమణ, శ్రీనివాస్, ప్రసాద్, మాధవ్, షరీఫ్, శ్రీనివాసులు, వివిధ జిల్లాలకు చెందిన అధ్యక్షులు వెంగళరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఘంటసాల శ్రీనివాస్, రామ మోహన్, ఈశ్వర రావు, ఆనందబాబు, సాయి, శరత్, పెంచలరావు, చంద్రశేఖర్ రెడ్డి, జెఏసి లోని వివిధ విభాగాలకు చెందిన నాయకులు నరసింహులు, రాజ్యలక్ష్మి, నిర్మలాకుమారి, రాధమ్మ తదితరులతోపాటు 5000 మందికి పైగా ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడుతున్న 7 మంది అరెస్టు

## -కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## -91 లక్షల నగదు స్వాధీనం, 7 మొబైల్ ఫోన్ లు సీజ్ చేసిన ... ఆదోని ఒకటవ పట్టణ పోలీసులు.




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 31)**
గత నెలలో జరిగిన జిల్లా ఎస్పీ నేర సమీక్ష సమావేశంలో బాగంగా చాలామంది యువకులు క్రికెట్ బెట్టింగ్ ను ఆన్ లైన్ లో ఆడుతూ, బెట్టింగ్ కు వ్యసనపరులుగా మారి డబ్బులు పోగొట్టుకోవడమే కాకుండా అప్పులు చేసి మరీ, ఆ అప్పులు తీర్చలేకఇంట్లో తల్లితండ్రులకు చెప్పుకోలేక , తమ భవిష్యత్తు పై వారి తల్లి తండ్రులు పెట్టుకున్న ఆశలను అడియశలు చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉండడం వలన ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుచున్నాయని బెట్టింగ్ ను ఎలాగైనా అరికట్టాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు, ఆదోని డిఎస్పి %వీ%. హేమలత సూచనల మేరకు ఆదోని %×%టౌన్ %జ× ఖ%. శ్రీ రామ్ మరియు స్టేషన్ సిబ్బంది రాబడిన సమాచారము మేరకు 18.05.2025 వ తేదీన సాయంత్రం 03.30 గంటలకు వాల్మీకి నగర్ లోని వాల్మీకి గుడి కి ఎదురుగా మొబైల్ ఫోన్ లలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముఠాపై దాడి చేసి ఎస్. ఆర్.నాగరాజును అదుపులోనికి తీసుకోగా మిగిలిన ముద్దాయులు పారిపోయారు అతని నుండీ నగదు 50,000 వేల రూపాయలను స్వాదీన పరచుకుని ఆదోని 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయడమైనది. టెక్నాలజీ ఆధారంగా దొరికిన సమాచారం మేరకు CI K. శ్రీ రామ్ మరియు సిబ్బంది కలిసి కర్నూలు, హైదరాబాదు ఒంగోలు,చిలకలూరు పేట, బెంగళూరు సిటిలలో తిరిగి చివరకు 30.05.2025వ తేదీన మద్యాహ్నం 11.30 గంటలకు ఆదోని టౌన్ లోని ఎల్లమ్మ కొండ లోని మర్రి చెట్టు దగ్గర 7 మంది క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 7 మొబైల్ ఫోన్ లు మరియు నగదు 91,00,000 లక్షల రూపాయలను స్వాదీనపరచుకోవడమైనది.

ముద్దాయుల నుంచి స్వాదీనపరచుకున్నరు

మసీదుపుర ఇస్మాయిల్ ఏ ఇస్మాయిల్, వయసు 44 సం .లు, తండ్రి%వీ%. నజీర్ అహమ్మద్, మసీదుపుర, ఆదోని టౌన్

బోయ మహానంది వయసు 55 సం.లు, తండ్రి పేరు రామన్న, బోయగేరి, ఆదోని టౌన్

బోయ రమేశ్, వయసు 26 సం .లు, తండ్రి పేరు బోయ మహానంది, మరాటి వీధి, ఆదోని టౌన్.

రాజేష్, వయసు 38 సం .లు, తండ్రి పేరు ఎస్. సంజీవ రెడ్డి, గౌరీబిధనూర్, చిక్కబళ్లాపూర్, కర్ణాటక, ప్రస్తుత నివాసము పురువంకర, %C block -% 302, యలహంక, మదర్ డైరీ, బెంగళూరు సిటి.

చుండి శ్రీనివాస రావు ఏ నాయుడు, వయసు 48 సం .లు, తండ్రి పేరు %ఖ్వ% శ్రీరాములు, ఎద్దులూరిపాడు గ్రామము, జరుగుమల్లి మండలం, ఒంగోల్ జిల్లా, ప్రస్తుతం నివాసం మంగమూరు రోడ్, ఒంగోల్ టౌన్.

అడ్డాల కల్యాణ్, వయసు 33 సం, తండ్రి పుల్లయ్య, సత్యనారాయణపురం, ఒంగోల్ టౌన్, రఘు ఆచారిఅయిజ ప్రస్తుతం హైదరాబాద్వీరు ఆడుతున్న క్రికెట్ బెట్టింగ్ యాప్స్ 1. నేషనల్ ఎక్స్ఛేంజ్ 92. రాధే ఎక్స్ఛేంజ్ , 3. వజ్రా ఎక్స్ఛేంజ్, 4. నేషనల్ 777, 5. మోర్ ఎక్స్ఛేంజ్ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి సాంకేతికత సహాయంతో క్రికెట్ బుకీలను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరచిన ఆదోని డిఎస్పీ హేమలత ని , ఆదోని ఒన్ టౌన్ సిఐ శ్రీరామ్ , ఎఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ మునిస్వామి, రంగస్వామి, ఏకవీర, ఫక్కీరప్ప, హుస్సేన్ భాషాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# కానిస్టేబుల్ మెయిన్స్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు ...

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 31)**
ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1 వ తేది ఆదివారం పోలీసు కానిస్టేబుల్ (సివిల్,ఎపిఎస్పీ) అభ్యర్థులకు మెయిన్స్ రాత పరీక్షలను కర్నూలు పట్టణం లోని 16 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విలేకరుల సమావేశంలో తెలిపారు.

ఈ పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉంటుందన్నారు.

పరీక్ష రాసే అభ్యర్దులకు జిల్లా ఎస్పీ సూచనలు తెలిపారు.

పరీక్ష రాసే అభ్యర్దులను ఉదయం 9 గంటల నుండే పరీక్ష హాలులోకి అనుమతిస్తారన్నారు.

ఉదయం 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితులలోనూ పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరన్నారు.

హాల్ టికెట్ తో పాటు బ్లు లేదా బ్లాక్ బాల్ పెన్నులను తెచ్చుకోవాలన్నారు.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్దుల హాజరును బయోమెట్రిక్ ద్వారా నమోదు చేస్తారన్నారు.

సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, మరియు ఇతర వస్తువులు పరీక్ష హాల్లోకి అనుమతించబోమన్నారు.

అన్ని పరీక్ష కేంద్రాల వద్ద జజ కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

అన్నీ పరీక్ష కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధి లోని జిరాక్స్ మరియు కంప్యూటరు కేంద్రాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

కర్నూలులో మొత్తం 16 పరీక్షా కేంద్రాలలో 7,588 మంది అభ్యర్థులు మెయిన్స్ రాత పరీక్ష వ్రాస్తున్నారని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఏలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**పరీక్ష కేంద్రాలు...**

జి.పుల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ (ఞా), సెంటర్-ఞా, నంద్యాల రోడ్, కర్నూలు,
జి.పుల్లా రెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ (ఎ), సెంటర్-బి, నంద్యాల రోడ్, కర్నూలు,
జి.పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ, నందికొట్కూర్ రోడ్, వెంకయ్యపల్లి కర్నూలు,
రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్, జుజు వెంకాయపల్లి దగ్గర, నందికొట్కూర్ రోడ్, కర్నూలు
సెయింట్. జోసెఫ్స్ డిగ్రీ కాలేజ్, సెంటర్-A, ,
సెయింట్. జోసెఫ్స్ డిగ్రీ కాలేజ్, సెంటర్-B,
మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్, సెంటర్-A, A-క్యాంప్, కలెక్టరేట్ వెనుక, కర్నూలు,
మాంటిస్సోరి సీనియర్ సెకండరీ స్కూల్, సెంటర్-B, A-క్యాంప్, కలెక్టరేట్ వెనుక, కర్నూలు,
డా. కె.వి. సుబ్బా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, దూపాడు , NH-44, కర్నూలు,
మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్షియల్ స్కూల్, సెంటర్-ఞా, NH-44, గుత్తి రోడ్, మాంటిస్సోరి ఇండస్ రెసిడెన్షియల్ స్కూల్, సెంటర్-బి, కర్నూలు.
ఎథీనా స్కూల్, హోటల్ కోనీ రెంట్ డైమ్ దేవరపాడు
డా. కె.వి. సుబ్బా రెడ్డి స్కూల్ , దూపాడు , కర్నూలు ,
డా. కె.వి. సుబ్బా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ, దూపాడు ,
బృందావన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, పెద్దటేకూర్,కర్నూల్, శ్రీ శంకరాస్ డిగ్రీ కళాశాల, గాయత్రి ఎస్టేట్, కర్నూలు.

# పదవి వీరమణ పొందినడిపిఓ ఎఓ, సిఐ, ఎస్సైలు, ఎఎస్సైలను సన్మానించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 31)**
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ సంధర్బంగా శనివారం పదవి వీరమణ పొందినకర్నూలు డిపిఓ ఎఓ ఎ. విజయ్ కుమార్ నాయుడుసిఐ జి. సుగుణ కుమారి , కర్నూలు సిసియస్ ఎస్సై రావూఫ్,కర్నూలు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై - ఎ. కొండయ్యకర్నూలు పిసిఆర్ ఎస్సై బి. ఉమాపతి.కర్నూలు పిసిఆర్ ఎస్సై ఎస్ పి మహబూబ్ భాషఆదోని తాలుకా ఎ ఎస్సై - కె.జి. ఎల్ . నారాయణ లను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, స్పెష ల్ బ్రాంచ్ సిఐ తేజ మూర్తి, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు, ఆర్ ఐ నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల్ రాజు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

# ప్రొహిబిషన్ - ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పదవీ విరమణ



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ మే 31)**
ఈరోజు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కర్నూలు పరిధిలో పని చేస్తూ పదవీ విరమణ ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ నందీశ్వర్ రెడ్డి ని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం సుధీర్ బాబు మరియు సిఐలు చంద్రహాస్, జయరాం నాయుడు రాజేంద్రప్రసాద్ రామాంజనేయులు మరియు ఎస్ఐలు అసోసియేషన్ మిత్రులు బంధువులు అందరూ వేదిక పైన సన్మానించడం జరిగింది అంతకుముందు క్షేత్ర గుడి చెక్ పోస్ట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శేషాచలం ను డిపి ఈవో ఎం సుధీర్ బాబు మరియు పైన తెలిపిన ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు మరియు బంధుమిత్రులు సన్మానించడం జరిగింది

# మంత్రి ఫరూక్ ను కలిసిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్


మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరిస్తున్న డాక్టర్ ఎన్టీఆర్ ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్. చిత్రంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్.

**నంద్యాల మే 31 (రిపబ్లిక్ న్యూస్) :**
డాక్టర్ ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఫరూక్ ను నంద్యాల క్యాంపు కార్యాలయంలో, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏ.వి.ఆర్. ప్రసాద్ లతో కలసి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో తాను కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ గా, కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ గా పని చేసే సమయంలో వైద్య,ఆరోగ్యశాఖ మంత్రిగా ఫరూక్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి క్యాన్సర్ యూనిట్ కోసం, ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించిన విషయం గుర్తు చేసి మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు చెందిన వ్యక్తి ప్రతిష్టాత్మక డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి వైస్ చాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్ ను కోరారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు యోగ శిక్షణా తరగతులు నిర్వహించిన యోగ గురుజి " గాడిపర్తి సీతారాం "



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, మే 31(రిపబ్లిక్ న్యూస్)**
యోగాంధ్ర మాసం లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో తహశీల్దార్ సురేష్ బాబు వారి ఆధ్వర్యం లో నందిగామ మండల తహశీల్దార్ వారి కార్యాలయం లో శనివారం యోగ గురుజి " గాడిపర్తి సీతారామారావు " వారి సౌజన్యంతో ఆర్డీఓ మరియు తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులకు యోగ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా గురువు గాడిపర్తి సీతారామారావు మాట్లాడుతూ ఉద్యోగులకు యోగ ప్రాధాన్యతను తెలియజేసి యోగాసనాలు నేర్పించడం జరిగింది.ఉద్యోగులు గ్రామ స్థాయిలో నిర్వహించవలసిన యోగా సనా కార్యక్రమాలు, పాటలు, పెయింటింగ్, డ్రాయింగ్, స్కిట్, క్విజ్, వ్యాసరచన తదితర పోటీల నిర్వహణ పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.యోగ పోటీలలో పాల్గొన దలచిన వారు తమ వార్డు, గ్రామ సచివాలయం లలో సంప్రదించ వచ్చని తహశీల్దార్ సురేష్ బాబు తెలియజేశారు.

## ఈనెల 27న నాణ్యతలేని నేషనల్ హైవే 340సి రోడ్డు పనులపై సిబిఐతో విచారణ చేయించాలన్న

# నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి డిమాండ్ కు స్పందన

### ప్రభుత్వంలో కదలిక వచ్చి, రాష్ట్రమంత్రి బీసీ.జనార్దన్ రెడ్డి హైవే పనులను పరిశీలించి, నాణ్యత లోపాలపై కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం.



**పాములపాడు మే 31 రిపబ్లిక్ న్యూస్:-**
ఈనెల 27న నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి నేషనల్ హైవే ఎన్ హెచ్ 340 సి పాములపాడు అండర్ బ్రిడ్జికి ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయాలని కోరుతూ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నియోజవర్గంలో వేస్తున్న నేషనల్ హైవే ఎన్ హెచ్ 340 సి పనులను పరిశీలించి, అన్ని నాసిరకంగా చేస్తున్నారని, నాణ్యత లోపాలు చాలా ఉన్నాయని, దీనిపై థర్డ్ పార్టీ విచారణ లేదని, కనుక ఈ రోడ్డుపై సిబిఐ విచారణ జరిపించాలని, ఎమ్మార్వో కు, తర్వాత నాయకులతో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి నాణ్యత లోపల డిమాండ్ కు రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చి ఈరోజు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి, నాణ్యత లోపాలను పరిశీలించి, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. పాములపాడులోని, చెలిమిల్ల రస్తాలో నిర్మిస్తున్న కొత్తపల్లి-పాములపాడు మండలాలను కలుపుతున్న నేషనల్ హైవే ఎన్ఎస్ 340 సి అండర్ బ్రిడ్జిని నందికొట్కూరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి, నాయకులు,కార్యకర్తలు, గ్రామాల సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి సదర్శించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పాములపాడు, కొత్తపల్లి మండలాలను కలిపే ఈ నేషనల్ హైవే అండర్ బ్రిడ్జిని హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ అండర్ బ్రిడ్జి ద్వారా దాదాపు 50 గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారని, ఆంధ్రప్రదేశ్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన సంగమేశ్వరం, కొలనుభారతి పుణ్యక్షేత్రాలు కొత్తపల్లి మండలంలో ఉన్నాయని, వీటిని సందర్శించడానికి ఉమ్మడి కర్నూలు జిల్లాలోని, ప్రజలే కాక, చాలా రాష్ట్రాల నుండి పర్యటకులు ఈ పుణ్యక్షేత్రాలకు వస్తుంటారన్నారు. అదేవిధంగా ఈ నేషనల్ హైవే కు నాణ్యతలేని తెలుగు గంగ ఎర్రని మెత్తని రాయి కంకర వేస్తున్నారని అన్నారు. నాణ్యతలేని పనులు యదేచ్ఛగా చేస్తున్న కూడా థర్డ్ పార్టీ ఎంక్వయిరీ లేదన్నారు. ఏ రోడ్లు వేయాలన్నా కూడా ప్రజల అభీష్ట మేరకే, వారి సమస్యలను పరిష్కరించి వేయాలన్నారు. నేషనల్ హైవే అధికారులు జిల్లా కలెక్టర్లకు తప్పుడు నివేదికలు అందిస్తున్నారుఅన్నారు. కనుక ఈ నేషనల్ హైవే ఎన్ ఎస్ 340 సి నాణ్యతలేని పనులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిబిఐతో ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు. నేను కూడా నేషనల్ హైవే అథారిటీ పై అధికారులకు కంప్లైంట్ ఇస్తానన్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు, రెండు మండలాల ప్రజలతో కలిసి లిమాజీ ఎమ్మెల్యే లబ్బి. వెంకటస్వామి తహసిల్దార్ జి. సుభద్రమ్మకు అండర్ బ్రిడ్జి హైట్ పెంచాలని, ఇరువైపులా సర్వీస్ రోడ్లు వేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే లబ్బి.వెంకటస్వామి నేషనల్ హైవే నాసిరకం పనులపై సిబిఐతో విచారణ జరిపించాలన్న ప్రెస్ మీట్ లో పత్రికాముఖంగా డిమాండ్ చేయడం జరిగింది. దీనికి స్పందించిన జాతీయ పత్రికలు ఈరోజు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ.జనార్దన్ రెడ్డి పరిశీలనకు వస్తున్న సందర్భంగా చూసిన రహదారి నాణ్యత లోపాలు ఈ విధంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి మాట్లాడుతూ

నంద్యాల జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి ఎన్హెచ్ 340సి పనుల నాణ్యతపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయన్నారు. దాదాపు 1179 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణంలో ఉన్న 66.115 కిలోమీటర్ల రహదారి ఇప్పటికే పలుచోట్ల చిదిరిపోతూ ప్రమాదాలకు దారితీస్తోందన్నారు.

వర్షాలు పడిన ప్రతీసారి రహదారి పక్కల మట్టి వర్షంలో కొట్టుకుపోతుండటంతో, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ పరిస్థితులు రహదారి నిర్మాణంలో నాణ్యతా లోపాలను బయటపడుతున్నాయన్నారు.రహదారి పక్కనున్న వైనాలు వర్షం వచ్చిందంటే మట్టితో వాసిపోతున్నాయి. పక్కనున్న తాగునీటి పైపులైన్లు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రోడ్డు ప్రయాణికులకు ప్రమాదాన్ని తీసుకువస్తోంది. కొన్ని చోట్ల మట్టితో డ్రైనేజీలను కూడా నింపేసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి.పోకలైనర్లు, టిప్పర్లు, ట్రాక్టర్లు, జేసీబీలు, రోల్లర్లు ఉపయోగించి పనులు కొనసాగుతున్నప్పటికీ, వర్షాల వలన రహదారి పక్క భాగాలు పూర్తిగా చెదిరిపోతున్నాయన్నారు. చిన్న వాహనాలు, ద్విచక్ర వాహనాలు వెళ్తున్న సమయంలో రోడ్డు పక్కకు వాలే ప్రమాదం నెలకొందన్నారు.కాంట్రాక్టు కంపెనీలు ప్రామాణిక విధానాలను పాటించకపోవడం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారన్నారు. సాంకేతికంగా నిపుణుల పర్యవేక్షణ లేకుండా, పనులు జరగడం నాణ్యత తక్కువగా ఉండడానికి కారణమని తెలుస్తోందన్నారు.

వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రహదారి మరింతగా దెబ్బతినే అవకాశముందన్నారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. మోటారు వాహనదారులు, రోడ్డుపై ప్రయాణించే పౌరులు ప్రమాదాలను ఎదుర్కొంటున్న ఈ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన అవసరం మరింత ఉందని మాజీ ఎమ్మెల్యే- లబ్బి. వెంకటస్వామి అన్నారు.









# ఇలకైలాసమైన శ్రీశైలంలో

# యోగాంధ్ర కార్యక్రమాలు

## ఆరోగ్యం -ఆధ్యాత్మిక సాధనకు యోగ ప్రధాన ప్రక్రియ

**ప్రతి ఒక్కరు యోగ క్రియలను అనుసరించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**శ్రీశైలం/నంద్యాల, మే 31, రిపబ్లిక్ న్యూస్ :-** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలోలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం శ్రీశైల మహాక్షేత్రంలోని గంగాధరమండపం నుండి నంది సర్కిల్ వరకు 1500 మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, శ్రీశైలనియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు తదితరులు జ్యోతిప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం కార్యక్రమములో యోగాను చేయించారు. ప్రముఖ సంస్కృత పండితులు డా. దీవి హయగ్రీవాచార్యుల వారు కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. సంప్రదాయ నృత్యంతో యోగా కార్యక్రమం నిర్వహించబడింది. చిరంజివి గంధవళ్ళ రాధా రమణి గణపతి ప్రార్థన, సరస్వతి ప్రార్థన, శివస్తోత్రాలకు సంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 21 నుంచి జూన్ 21 వ తేదీ వరకు నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలలోని అయిదు పర్యాటక ప్రదేశాలలో యోగ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిన మేరకు శనివారం ఇలకైలాస సన్నిధిలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 1500 మందితో యోగ నిర్వహించుకున్నామన్నారు. ఇందులో భాగంగానే జూన్ 7వ తేదీ మహానంది దేవస్థానంలో, 13వ తేదీ బెలుంగుహలు, 18వ తేదీన అహోబిలం, 20వ తేదీన పచ్చర్ల జంగిల్ క్యాంపులో యోగ కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, మండల, గ్రామస్థాయిలలో యోగ శిక్షకులను తయారుచేసి జిల్లా వ్యాప్తంగా 8 లక్షల మందికి యోగ నేర్పించి, అంతర్జాతీయ యోగా కార్యక్రమములో పాల్గొనేందుకు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2014లో ఐక్యరాజసమితి భారతదేశంలో పుట్టిన యోగాను జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగాదినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటి వరకు 170 దేశాలలో యోగ ప్రక్రియలను అవలంభిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగా దినచర్యలో భాగమై ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు చిహ్నం కావాలని ఆకాంక్షించారు. జిల్లాలో ఈశాన్య భాగమైన శ్రీశైలమహాక్షేత్రంలో మొట్టమొదటి యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. నాట్యానికి, యోగానికి అధిదేవుడు పరమశివుడేనని, శివసన్నిధిలో యోగాభ్యసనాలు చేస్తే భగవంతుడి నిండైన ఆశీస్సులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. యోగాగురువు యోగాంశాలను వివరిస్తూ అందరిచేత యోగాసనాలు చేయించడం సంతోషదాయకరమని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్యకరమైన జీవితం, సుఖసంతోషాలు, బాధల నుండి విముక్తి, మానసిక ప్రశాంతత మొదలైనవన్నీ యోగసాధన ద్వారా పొందవచ్చునని తెలిపారు. యోగా వలన శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎన్నో మంచిఫలితాలు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈనెల 16వ తేదీన నంద్యాల పట్టణంలో దాదాపు 10 వేల మంది ఉద్యోగులు, సిబ్బందిచే యోగాసనాలు అభ్యసించేందుకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 75 సంవత్సరాలు నిండిన వృద్ధులకు కూడా మూడు ప్రదేశాలలో యోగాసనాలు చేయించేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. జూన్ 21వ తేదీన దాదాపు 8 లక్షల మందితో యోగ కార్యక్రమంలో భాగస్వాములు చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నెలరోజులపాటు యోగ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు శ్రీశైల క్షేత్రంలో యోగ కార్యక్రమం నిర్వహించి విజయవంతం చేశామన్నారు. యోగాచార్యులు 1500 మంది అభ్యాసకులకు చక్కగా యోగా నేర్పించారన్నారు. యోగ కార్యక్రమములో పాల్గొన్న ప్రతి ఒక్కరు ప్రతీరోజు అరగంట సమయం కేటాయించి యోగా చేసి ఆయుషును పెంచుకోవాలన్నారు. తాను కూడా ప్రతీరోజు యోగాభ్యసనాలు నిర్వహించి ఆయుషును పెంచుకుని ప్రజలకు మరిన్ని సేవలను అందించేందుకు కృషి చేస్తానన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగా కార్యక్రమంలో నిర్వహించే యోగా ప్రక్రియను అనుసరించాలని సూచించారు. జూన్ 21వ తేదీ నిర్వహించే అంతర్జాతీయ యోగాదినోత్సవానికి జిల్లా తరుపున అత్యధిక మంది యోగాభ్యసనాలు చేసేందుకు అన్నిస్థాయిల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. ఈ మెగా యోగాంధ్ర కార్యక్రమములో పాల్గొన సాధకులకు అభినందించారు.

అనంతరం దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం, స్థానిక శాసనసభ్యులు పర్యాటక ప్రదేశాలలో మొదటి యోగ కార్యక్రమాన్ని శ్రీశైలదేవస్థానములో నిర్వహించడానికి అవకాశం కల్పించడం ఎంతో సంతోషదాయకమన్నారు. యోగా అనేది మన సంస్కృతిలో అనాదిగా ఆచరణలో ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. శాసనసభ్యులు సూచించినట్లుగా దేవస్థానం తరుపున యోగా శిక్షకులను ఏర్పాటు చేసి ప్రతీరోజు కూడా సిబ్బందికి, స్థానికులకు మరియు యాత్రికులకు యోగాపై శిక్షణను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా యోగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు.

యోగా గురువు గంధవళ్ళ బాలసుబ్రహ్మణ్యం ప్రతి ఆసనానికి వివరణ ఇస్తూ యోగాపరమైన అంశాలను ఆధునిక వైద్య విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను, యోగావలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అభ్యాసకులచే యోగాసనాలు చేయించారు. శారీరక ఆసనాలు, శ్వాసపై ధ్యాస, ధ్యానం, ప్రాణాయామం మొదలైవన్నీ యోగాలోని ప్రధాన క్రియలు అని తెలిపారు. కార్యక్రమములో సూక్ష్మవ్యాయమం, వృక్షాసనము, వక్రాసనము, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్ధహలాసనము, శలభాసనము, పాదహస్తానము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు.

కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. చివరగా శాంతిమంత్రాలతో ఈ యోగా కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమములో పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, శివసేవకులు, స్థానిక చెంచు గిరిజనులు, యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

---

# అమూల్యమైనవి మీ సేవలు.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





రిపబ్లిక్ న్యూస్,అనంతపురం, కలెక్టరేట్ మే 31 : కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తో కలిసి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్ని రోజులు ప్రభుత్వానికి సేవ చేస్తూ శనివారం పదవీ విరమణ పొందుతున్న అధికారులు,సిబ్బంది కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవితకాలం గుర్తించుకునే అరుదైన కార్యక్రమన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఆరోగ్యం బాగుండాలని, వారంతా వారి అలవాట్లు, కుటుంబ సభ్యుల పట్ల నిర్వర్తించాల్సిన కర్తవ్యాలను నెరవేర్చుకోవాలని, భవిష్యత్తులో మీ కుటుంబానికి, మీ పిల్లలకు సహకారంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం భగవంతుడు ప్రసాదించాలని కోరారు.

**పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం**

ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కలెక్టరేట్ ల్యాండ్ రిఫార్మ్స్ ప్రత్యేక తహసిల్దార్, గార్లదిన్నె, రాయదుర్గం సీఎస్టీడిలు, సోషల్ వెల్ఫేర్ సూపరింటెండెంట్, జూనియర్ లెక్చరర్లు, తదితర 33 మంది అధికారుల ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారందరికీ శాలువా, ఒక మొక్క, మెమొంటో అందజేశారు. అందించిన మొక్కను జాగ్రత్తగా నాటాలని, ప్రతిరోజు నీరు పోయాలని, దానిని పెరిగి పెద్దయ్యే వరకు సంరక్షించాలని సూచించారు. ఇది నేను పదవీ విరమణ పొందిన రోజున నాటిన మొక్క, దీనిని నేను సంరక్షిస్తాను అని ప్రతిజ్ఞ చేయాలన్నారు.జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పదవీ విరమణ పొందిన వారితో గ్రూప్ ఫోటో దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, హౌసింగ్ పీడీ శైలజ, డిసిఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్,అధికారులు, పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

---

# వద్దేల వాగు పనులను వేగవంతం గా పూర్తి చేయండి

## -మంత్రి బిసి, జనార్ధన్ రెడ్డి.



**పాణ్యం,ప్రతినిధి, మే31,ప్రజా రిపబ్లిక్ న్యూస్,** సమీపంలోని బనగానపల్లె పాణ్యం రోడ్డులో వద్దెల వాగుపై కొనిదేడు వద్ద జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అకస్మాత్తుగా తనిఖీ చేశారు.ప్రజా రవాణాకు ఎటువంటి అడ్డంకులు లేకుండా వచ్చే వర్షాకాలంలోపు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని.. అదే సమయంలో నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించాను.

---

# ఏలూరు కలెక్టరేట్‌లో నలుగిరికి కరోనా

## హోం ఐసోలేషన్‌కు ఉద్యోగులు



ఏలూరు, రిపబ్లిక్ న్యూస్,**మే 31:**దేశవ్యాప్తంగా మరోసారి కరోనా పంజా విప్పుతోంది.. తెలుగు రాష్ట్రాల్లోన్రూ వరుసగా కేసుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.. ఏపీలో పలు జిల్లాల్లో కరోనా పాజిటివ్ కేసులు వెలుగు చూశాయి.. తాజాగా, ఏలూరు కలెక్టరేట్‌లో కరోనా మహమ్మారి కలకలం సృష్టించింది.. కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక సిబ్బందిలో నలుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. దీంతో కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరికీ వైద్య బృందం కరోనా టెస్టులు నిర్వహిస్తున్నారు.. పాజిటివ్ వచ్చిన ఉద్యోగులు ప్రస్తుతం హోమ్ ఐసోలేషన్ లో ఉన్నారు. నాలుగురోజుల క్రితం శాంతినగర్ లో ఉండే ఇద్దరు వృద్ధులకు పాజిటివ్ నిర్ధారణ అయ్యింది. వారిద్దరు గుంటూరు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటు–న్నారు.. ఇప్పుడు మరో నాలుగు కేసులు వెలుగు చూసినట్టు– అయ్యింది.. కాగా, రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కోవిడ్ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.. అయితే, కరోనా మహమ్మారి బారిన పడకుండా.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు..

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
**ప్రకటన**
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com